దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 103 | ది.26-6-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలు నెరవేరుస్తాం

### సంక్షేమానికి పెద్దపీట వేసి..అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం - ముఖ్యమంత్రి చంద్రబాబు

### కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- కొత్త ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి....అయినా రాష్ట్రాన్ని నిలబెడతాం.
- ఐదేళ్ల వైసీపీ పాలన ఓ పీడకల...ఎక్కడ చూసినా అవినీతే
- వైసీపీ పాలనలో దెబ్బతిన్న రంగాలపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తాం
- రైతుల పాసుపుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి..రాజముద్ర వేసి ఇస్తాం
- కుప్పం ప్రజలతో నాది విడదీయలేని బంధం...మరు జన్మఉంటే మళ్లీ కుప్పం ముద్దుబిడ్డగానే పుడతా
- ప్రత్యేక ప్రణాళికతో కుప్పాన్ని దేశంలో మోడల్ నియోజకవర్గం చేస్తా
- రాజధానికి రూ.4.5 కోట్ల విరాళం అందించిన డ్వాక్రా సంఘాలకు సీఎం అభినందన




**కుప్పం,జూన్ 25 (వార్తాప్రభ) :** రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేసి...అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నాటి వైసీపీ ప్రభుత్వం రూ.10 ఇచ్చి ప్రజల నుండి రూ.100 దోచిందని...తమ ప్రభుత్వం రూ.15 ఇచ్చి...రూ.100 సంపాదించే మార్గం చూపుతుందని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా, పేదరికం లేని సమాజం సాధించేలా పాలన అందిదస్తామని ముఖ్యమంత్రి అన్నారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం మొదటి రోజు శాంతిపురం మండలం, చిన్నారిదొడ్డి వద్ద హంద్రీనీవా సుజల శ్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను పరిశీలించారు. అనంతరం కుప్పంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...."నేను 9వ సార్లు ఎమ్మెల్యే అయితే...రూ.8 సార్లు కుప్పం నుండే విజయం సాధించాను. అన్ని ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో కుప్పం ప్రజలు నన్ను గెలపించారు. నామినేషన్ కు నేను రాకపోయినా మీరే నా తరపున వేశారు. మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ముద్దు బిడ్డగానే పుడతాను. 164 మంది ఎమ్మెల్యేలతో కూటమి గెలిచింది....వైసీపీని చిత్తుగా ఓడించారు. ప్రజాస్వామ్యంలో విర్రవీగితే వైసీపీకి పట్టిన గతే ఎవరైనా పడుతుంది. చిత్తూరు పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలకు 7 స్థానాలను ప్రజలు గెలిపించారు. 20 పార్లమెంట్లలో 7కు 7 స్థానాలు గెలివడం ఒక చరిత్ర. 21 పార్లమెంట్ స్థానాలు కూటమికి ఇచ్చారు. వైసీపీ ఒక అరాచక పార్టీ. దాన్ని ఇంటికి పంపడానికి టీడీపీ, జనసేన, బీజేపీ జట్టుకట్టాయి. ఈ ఎన్నికల ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తిరిగరాయబోతున్నాం. నేను చేపట్టబోయే ఏ కార్యక్రమాన్ని అయినా ఇక్కడే ప్రయోగించి...ఆ తర్వాత రాష్ట్రంలో అమలు చేస్తా." అని సీఎం అన్నారు.

**వెనకబడిన వర్గాలే నా సామాజికవర్గం..** మొన్నటి ఎన్నికల్లో చదువుకున్న అభ్యర్థులకు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చాం. కేబినెట్ లో 17 మంది కొత్తవారికి అవకాశం ఇచ్చాం. 7 మంది మొదటిసారి గెలిచి...మొదటి సారి మంత్రులు అయ్యారు. యువతకు టీడీపీ ప్రాధాన్యం ఇస్తుంది. బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుంది. సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం. కుప్పంలో నాకు సామాజికవర్గం లేదు..వెనకబడిన వర్గాలే నా సామాజిక వర్గం లేదు. 8 మంది బీసీలకు మంత్రి పదవులు

- 7లో

## దేశం మెచ్చేలా ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు

- విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తా
- గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పని చేద్దాం
- ఉద్యోగులను చిన్నచూపు చూడను..వారి నా కుటుంబ సభ్యులుగా పరిగణిస్తా
- సమస్యలను వినేందుకు, వాటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి
- సమస్యలను చెప్పడమే కాదు..ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గం సూచించండి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో సమావేశమైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఉద్యోగుల సమస్యలు ఆసాంతం వింటూ...వాటిని నోట్ చేసుకున్న పవన్ కళ్యాణ్



**విజయవాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** 'భారత దేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్ర ప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దాం..దీనికి నేను కంకణబద్ధుడినై పని చేస్తాను. నా ఒక్కడి వల్లనే ఈ మహా క్రతువు పూర్తి కాదు. ఉద్యోగుల సహకారం, సూచనలు నాకు చాలా అవసరం. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషిస్తారని బలంగా విశ్వసిస్తున్నాను' అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు పతనం అయ్యాయి అన్నారు. వాటిని తిరిగి గాడిలోపెట్టడం సాధారణ విషయం కాదు.. అయినా ప్రజలకు ఉపయోగపడేలా వ్యవస్థలకు మళ్లీ జీవంపోసేలా బలమైన సంకల్పంతో పని చేస్తానని ఉద్ఘాటించారు. మంగళవారం పవన్ కళ్యాణ్ నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. శాఖల్లోని సమస్యలు, గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలు, వారి పదోన్నతులు, ఇతర శాఖాపరమైన అంశాలను పూర్తిస్థాయిలో పవన్ కళ్యాణ్ కి నివేదించి, వాటి వివరాలను ప్రత్యేకంగా తెలియజేశారు. వీటిని ఆసాంతం విన్న ఉపముఖ్యమంత్రి వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.

**వ్యవస్థలను ఎంత తీవ్రంగా దెబ్బ తీశారో శ్వేత పత్రాల ద్వారా వెల్లడిస్తాం..** వినతి పత్రాలను స్వీకరించిన

- 2లో

## 27న కానూరులో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత దివంగత రామోజీరావు సంస్మరణ సభ



**విజయవాడ, జూన్ 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 27న గురువారం సాయంత్రం 4గం.ల నుండి రాత్రి 7గం.ల వరకు విజయవాడ సమీపంలోని కానూరు 100 అడుగుల రోడ్డు వద్ద గల ప్రాంతంలో ఈనాడు గ్రూపుల సంస్థ అధినేత దివంగత రామోజీరావు సంస్మరణ సభ జరగనుంది. ఈ సంస్మరణ సభ ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కె.పార్థసారథి,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు తోకూడిన మంత్రుల బృందం అధికారులతో సమీక్షించింది. ఈ సందర్భంగా వివిధ శాఖల వారీగా చేపడుతున్నఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సహా పలువురు మంత్రివర్గ సభ్యులు,కేంద్ర మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధులు,సినీ,పత్రికా,మీడియా,వ్యాపార,వాణిజ్య, రచయితలు సహా పలు రంగాలకు చెందిన ప్రముఖులు సుమారు 7వేల మందికి పైగా ఈసంస్మరణ సభకు హాజరు కానున్న నేపథ్యంలో ఈకార్యక్రమాన్నివిజయ వంతం చేసేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల

- 2లో

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్
కేంద్ర కార్యాలయము : మచిలీపట్నం, ఫోన్ : 9866057711
ప్రాంతీయ కార్యాలయము : విజయవాడ, ఫోన్ : 9866057171
జాతీయ స్థాయిలో గత దశాబ్దపు ఉత్తమ బ్యాంకుగా గుర్తింపు పొందిన బ్యాంకు
రాష్ట్రంలో ఉత్తమ సహకార కేంద్ర బ్యాంకుగా గుర్తింపు
2023-2024 సంవత్సరంలో 1168.00 కోట్ల రూపాయల వ్యాపారాభివృద్ధి సాధించిన బ్యాంకు
రైతునేస్తం ఋణములు
రైతు నేస్తం పథకములు రైతుల వ్యవసాయ అవసరాల నిమిత్తం ఎకరమునకు రూ. 8 లక్షలు చొప్పున గరిష్టముగా రూ. 16 లక్షల వరకు రూ. 1.00 పై వడ్డీకే 10 సం॥ల కాల పరిమితితో టర్మ్ ఋణములు)
కర్షకమిత్ర ఋణము
జిల్లా రైతులకు ఎకరమునకు రూ.6 లక్షలు చొప్పున గరిష్టముగా రూ. 20 లక్షల వరకు రూ. 1 వడ్డీకే కర్షక మిత్ర ఋణములు.
బంగారు నగల హామీ ఋణములు
బంగారు నగల హామీపై రూ. 2 లక్షల నుండి 20 లక్షల వరకు రైతులకు రూ. 0.75 పై వడ్డీకి మరియు ఇతరులకు రూ. 2 లక్షల వరకు రూ. 0.77 పై॥, రూ. 2 లక్షల నుండి 40 లక్షల వరకు రూ. 0.92 పై॥
గృహ తనఖా ఋణములు
పట్టణ మరియు నగర ప్రాంతాలలోని గృహముల హామీపై గరిష్టముగా రూ. 40.00 లక్షల వరకు ఋణములు మంజూరు చేయబడును.
వ్యాపారస్తులకు క్యాష్ క్రెడిట్ ఋణములు :
జిల్లాలోని వ్యాపారస్తులకు వారి యొక్క వ్యాపార అభివృద్ధి కొరకు వర్కింగ్ క్యాపిటల్ నిమిత్తం రూ. 1.00 పై వడ్డీతో రూ. 40 లక్షలు క్యాష్ క్రెడిట్ సదుపాయం.
వివరములకు మీ సమీప డిసిసిబి బ్రాంచ్ మేనేజర్‌ను గాని, సంఘ సి.యి.ఓ.ను సంప్రదించగలరు.

ఎమ్మెల్యే కాగిత కు పుట్టినరోజు శుభాకాంక్షలు




పెడన నియోజవర్గం డైనమిక్ శాసనసభ్యులు మృదు స్వభావి వినయశీలి పిలిస్తే పలికే ఆత్మబంధువు
శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారికి
పుట్టినరోజు శుభాకాంక్షలు..
ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.
ఎల్లప్పుడూ మీ వెంటే నడిచే...
అర్జా వెంకట నగేష్ - జెడ్పిటిసి పెనుమల్లి
గుడిసేవ రామారావు - మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్
పామర్తి వెంకటేశ్వరరావు - టీడిపి సీనియర్ నేత నందిగామ
చింతల వెంకటరత్నం - టీడీపీ నాయకుడు పెనుమల్లి
బొర్రా నాగేశ్వరరావు - కాంట్రాక్టర్, గుడ్లవల్లేరు
బొడ్డు చినబాబు - సర్పంచ్, నందిగామ
పరసా రాంబాబు - మాజీ ప్రధాన కార్యదర్శి జిల్లా సర్పంచుల సంఘం నందమూరు
పామర్తి చిన్ని - మాజీ సర్పంచ్, నందిగామ
అనగాని అంకాలరావు - టిడిపి నాయకుడు, నందిగామ
కాగిత రవి కిరణ్ - టిడిపి నాయకుడు, కూడూరు
కన్నెపోటీ సాయికిరణ్ - టిడిపి అధ్యక్షులు,నడుపూరు
పరసా వెంకటేశ్వరరావు( చిన్నా ) - నీటి సంఘం మాజీ అధ్యక్షుడు నడుపూరు
క్రోవి వాయు నందనరావు - మాజీ సర్పంచ్, ముచ్చర్ల
గూడవల్లి భద్రాచలం - టిడిపి నాయకుడు, పుల్లపాడు
చిల్లిముంత మధు - టిడిపి నాయకుడు, పుల్లపాడు
ఊచా జ్వాలా బాబు - టిడిపి నాయకుడు, చోడవరం
కాగిత వాసు - మాజీ నీటి సంఘం అధ్యక్షుడు,కొప్పెర్ల
గౌరిశెట్టి వెంకటేశ్వరరావు - మాజీ పీసీ వీసీ, ములపర్రు
మురాల ఫణికుమార్ - మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు, చినపుల్లపాడు
కొణతం శివరామకృష్ణ - టిడిపి నాయకుడు కొంగంచర్ల
కారుపర్తి శ్రీనివాసరావు - మాజీ సర్పంచ్ పోలవరం
లుక్కా ప్రసాద్ - టిడిపి నాయకుడు, దిరిశవల్లి
పండ్రాజు హరిబాబు - టీడీపీ సీనియర్ నాయకులు, చెన్నూరు
చెన్నూరు శేఖర్ బాబు - గ్రామ పార్టీ అధ్యక్షుడు, చెన్నూరు
యర్రం శెట్టి వీరబాబు రావు - గ్రామ టీడీపీ ఉపాధ్యక్షుడు, చెన్నూరు
కొండేటి ప్రసాద్ - గ్రామ టిడిపి కార్యదర్శి,చెన్నూరు
వేముల ప్రసాద్ - గ్రామ సర్పంచ్ చెన్నూరు

**వార్తాప్రభ - పంచాంగం**

**బుధవారము 26-6-2024**

1946 క్రోధి
శ్రీ క్రోధి నామ సంవత్సరం
ఉత్తరాయణం
జ్యేష్ఠ మాసం
కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

**బుధవారము, జూన్ 26, 2024**

రాహుకాలం - 12:19 నుండి 13:58 వరకు
యమగండం - 07:23 నుండి 09:02 వరకు
అమృత ఘడియలు - 04:51, జూన్ 27 నుండి 06:21, జూన్ 27 వరకు
దుర్ముహూర్తం - 11:40 నుండి 12:32 వరకు
తిథి - పంచమి 20:55 వరకు
నక్షత్రం - ధనిష్ఠ 13:04 వరకు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు : 9347993188
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## కాకినాడ అభివృద్ధి కొండబాబుతో సాధ్యం



**కాకినాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం హయాంలో కాకినాడ స్మార్ట్ సిటీ అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు తిరిగి వనమాడి కొండబాబును ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించినందున వేగవంతంగా అభివృద్ధి పనులు జరుగుతాయని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు.సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అధ్యక్షులు మండపాక సుబ్బు, వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, రాష్ట్ర మహిళాప్రధాన కార్యదర్శి పులి పద్మ కుమారి కాకినాడ బిజెపి నాయకుడు వనిమిశెట్టి సుబ్బారావు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పలు దేవాలయాలలో పూజలు చేయించి నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల ప్రసాద్ ఏర్పరచిన కేకును కట్ చేసి పేదలకు,అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు మురళీకృష్ణ నెల్లూరు జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు పల్లపోతు వెంగళరావు ఉంగుటూరు ఫౌండేషన్ అధ్యక్షులు పిల్లి లక్ష్మణస్వామి ఏర్పర్చిన భోజనాలు అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 758వ రోజు పేదలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రమణ ముమ్మిడివరం ఫౌండేషన్ అధ్యక్షులు అంగాన్ని శేషగిరి వర్మ కాకినాడ నగర అధ్యక్షులు బత్తుల ప్రసాదు మండపాక వీర వెంకట సత్యనారాయణ టౌన్ ప్రచార కార్యదర్శి నీలం సుబ్బరామయ్య మండపాక నాగబాబు అడపా జగదీష్ ఫిరోజ్ పోలిశెట్టి శ్రీను ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు కొండబాబు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కొండబాబు పుట్టినరోజు వేడుకలు

**● చోడిపల్లి సతీష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**



**కాకినాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పుట్టిన రోజు పురస్కరించుకుని 10వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చోడిపల్లి సతీష్ తన బృందం ఆధ్వర్యంలో కాకినాడ కల్పన సెంటర్ లో గల బులుసు సాంబ మూర్తి, చెవిటి, మూగ బాల బాలికల వసతి గృహంలో 50 మంది పిల్లలకు ఈ విద్యాసంవత్సరాని సరిపడేలా పుస్తకాలు, పెన్నులు,అట్టలు పంపిణీ చేసారు.అనంతరం సతీష్ మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలకు, ఆడంబరాలకు దూరంగా ఉండే తమ ప్రియతమ నేత కొండబాబు ఆశయాలకు అనుగుణంగా ఆయన పుట్టినరోజు వేడుకలు ప్రత్యేక ప్రతిభావంతుల మధ్య జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఎమ్మెల్యే కొండబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని, కొండబాబు పాలనలో కాకినాడ నగరం అభివృద్ధి చెంది నగర వాసులు సుఖశాంతులతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు జిల్లా బిసి సంఘాల అధ్యక్షులు పప్పు దుర్గా రమేష్ 10వ డివిజన్ మత్స్యకార నాయకులు మేరుగు రాజన్న, కొయ్యా తాతారావు,గంటా నూకరాజు,మోసా అప్పన్న అనుసూరి శ్రీనివాస్,వాసుపల్లి సంతోష్,సూరాడ దానయ్య,మల్లె నూకరాజు,చోడిపిల్లి సత్యవతి,సిహెచ్. నల్లబాబు, వై.సత్తిబాబు, వి.అప్పన్న, ఎం.రాజ్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన నా సహసర మిత్రులందరికీ నా హృదయపూర్వక అభినందనలు అందుకున్న

## పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత



**రాజాం,జూన్ 25 (వార్తాప్రభ) :** పర్యావరణం పరిరక్షణ ఆంధ్ర బాధ్యతని ప్రముఖ విద్యావేత్త పొట్ట సత్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు.మంగళవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మరియు ప్రభుత్వ బాలికల హై స్కూల్ ఆవరణలో సుమారు 40 మొక్కలను 1000 మొక్కలు - 1000 వృక్షాలు కార్యక్రమం లో భాగంగా, పర్యావరణ పరిరక్షణ సమితి కన్వీనర్ ఆర్ వి జె నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ కుమరపు జనార్ధన రావు , పొట్ట సత్యనారాయణ గుప్తా, బాలికల వసతి గృహం వార్డెన్ మాధురి , పెంకి చైతన్య, ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, కళాశాల సిబ్బంది, మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మండల కేంద్రాలలో ఐసిడిఎస్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**● బిజెపి తిరువూరు నియోజవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్ర రావు**



**విస్సన్నపేట,జూన్ 25 (వార్తాప్రభ) :** వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన పిచ్చి ఆలోచనల వలన మండల కేంద్రంలలో ఉండవలసిన ఐ సి డి ఎస్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కేంద్రాలు మండల కేంద్రంలలో ఏర్పాటు చేయాలని తిరువూరు నియోజవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ పెనుగొండ రామచంద్ర రావు మీడియా సమావేశంలో కోరారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గాల ముఖ్య కేంద్రాలకు తరలించటం వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఈ విషయాన్ని పరిశీలించి యధావిధిన గతంలో ఉన్న విధంగా తగు న్యాయం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## టిడిపి ప్రభుత్వం ఆదర్శవంతమైన పాలన అందిస్తుంది హోమ్ మంత్రి అనిత

**● మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ చప్పిడి**



**కాకినాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఆదర్శవంతమైన పాలనను అందిస్తుందని,ఎవ్వరు కూడా ప్రలోభాలకు లొంగవద్దని ఏరకమైన సమస్యలు ఉన్నా నేరుగా కలిసి తనని సంప్రదించవచ్చు అని,అలాగే ప్రతి మండల కార్యాలయాలు, కాలేజీల వద్ద పిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తామని రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగళపూడి అనిత పాయకరావు పేట నియోజకవర్గం పంచాయితీ రాజ్ అతిధి గృహం నందు ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ నందు తెలియజేసారు. ఈ సందర్బంగా తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి,పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డా.చప్పిడి వెంకటేశ్వరరావు మంత్రి అనితను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో కీలకపదవి అధిరోహించినందున శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,కాశీ నాయుడు,లింగం నాయుడు,జానకి వెంకటేశ్వరరావు (శ్రీను), పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ హోమ్ లో పుట్టిన రోజు వేడుకలు



**కాకినాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ - డిస్ట్రిక్ట్ 106 - రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ పీఆర్వో అలై మణి అధ్యక్షతన రెయిన్ బో క్లబ్ అధ్యక్షులు జోన్ చైర్మన్ అలై లక్ష్మి నాగేంద్ర పుట్టినరోజు పురస్కరించుకుని ముఖ్య అతిథులు డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు చేతుల మీదుగా రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ చిన్నారుల మధ్య కేక్ కటింగ్ జరిపించి,చిన్నారులకు రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలై.ముని రెడ్డి, డిజి అలై వనుం శ్రీనివాసరావు, డిసిఎస్ కిరణ్ కుమార్ ,దుర్గా సుభద్ర, క్లబ్ వీఆర్వో మణి, గణేష్ ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

## గుడ్‌మెన్‌పేట రిజర్వాయర్ పరిధిలో నేడు, రేపు త్రాగునీటి సరఫరా నిలుపుదల

**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని 15వ వార్డు గుడ్‌మెన్‌పేట రిజర్వాయర్ పరిధిలో నేషనల్ హైవే ఆథారిటీ వారు ఆర్.ఓ.బి. నిర్మాణ పనులు చేపట్టియున్నందున పంపింగ్ మెయిన్ మరియు డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ ఇంటర్ కనెక్షన్ పనులు చేపట్టియున్నందున ఈ రోజు (బుధవారం) మరియు రేపు (గురువారం) పైప్ లైన్‌ల ద్వారా సరఫరా చేయబడు మంచినీటిని రెండు దినములు తాత్కాలికముగా నిలుపుదల చేయబడునని మున్సిపల్ ఇంజనీర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున రిజర్వాయర్ పరిధిలోని ఉన్న వార్డులు 16, 17 మరియు 18 వార్డులు అనగా కాకర్లవీధి, గీతాభవనం రోడ్డు, ప్రసాద్ షెడ్ రోడ్డు మరియు ద్రోణాదుల వారీ వీధి తదితర ప్రాంతములకు మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగును. ఈ క్రమంలో సదరు ప్రాంతముల ప్రజలు సహకరించ వలసినదిగా కోరడమైనది.

## అతిసార వ్యాధి వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి: కలెక్టరు హిమాన్స్ శుక్లా



**అమలాపురం,జూన్ 25 (వార్తాప్రభ) :** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అతిసార వ్యాధి వ్యాప్తి చెందకుండా క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండలాలు వారిగా ఎంపీడీవోలు మండల స్పెషల్ ఆఫీసర్లు ఆర్ డబ్ల్యూస్ ఇంజనీర్లు వైద్యాధికారులతో డయేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నియంత్రణ చర్యలపై జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.జిల్లాలో అతిసార కేసులు నమోదు కాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలైన కమ్యూనిటీ రక్షిత త్రాగునీరు వనరుల నీటి నాణ్యత పరీక్షలు,ఓవర్ హెడ్ ట్యాంకులలో క్లోరినేషన్ పైపులైన్లు లీకేజీలు, మైక్రో,సాండ్ ఫిల్టర్ల రీప్లేస్మెంటు, సురక్షిత త్రాగు నీరు సమృద్ధిగా అందని ఆవాసాలలో వాటర్ ట్యాంకుల ద్వారా త్రాగునీరు సరఫరా,బోరు నీటిని గృహ అవసరాలకు మాత్రమే వినియోగించడం ఆహార కల్తీ, నియంత్రణ చర్యలపై జిల్లా కలెక్టరు క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. అదేవిధంగా జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు నిర్వహించనున్న ప్రచార కార్యక్ర మంపై సూచనలు అతిసార వ్యాధి నియంత్రణ ముందస్తు చర్యలు నమోదైన కేసులకు సత్వర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.పటిష్ట ప్రణాళిక ప్రకా రం జిల్లాలో అతిసారం వ్యాప్తి చెందకుండా అధికారులు సమన్వ యంతో పనిచేయాలన్నారు. డయేరియాపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సురక్షిత తాగునీరు,చేతుల పరిశుభ్రత తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. తాగునీరు సరఫరా,పారిశుధ్య కార్యక్రమాల అమ లుపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు నమో దైన చోట మూలాలను ప్రబలడానికి గల కారణాలను అన్వేషించి సత్వరమే అనారోగ్య పరిస్థితులు చక్కదిద్దాలని స్పష్టం చేశారు. బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఓఆర్ఎస్, జింక్ ప్యాకెట్ల పంపిణీపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.ఆరోగ్య శాఖ అధికారుల భాగస్వామ్యంతో ఐసీడీఎస్ అధికారులు అంగన్వాడి కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ ప్యాకెట్లు సరఫరాకు ఏర్పాటు చేయాలని సూచించారు. డయే రియా ప్రభావిత ప్రాంతాల్లో ఇంటిం టి సర్వే నిర్వహించాలని, అవసరం మేరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరంతర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో వుండాలని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు.వర్షాకాలంలో డయేరియా కేసులు ప్రభలకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పైపు లైన్ల గునీటి లీకేజీలను నియంత్రించా లన్నారు. త్రా గునీటి చెరువులు, ట్యాంకులను తరచూ క్లోరినేషన్ త్రాగునీటి చెరువులు, ట్యాంకులను తరచూ క్లోరినేషన్ చేయాలన్నారు.వర్షా కాలంలో సురక్షిత తాగునీటిని ప్రజలు ఉపయోగించేలా అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లతో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు.త్రాగునీరు సరఫరాలో పైప్ లైన్లు రిపేర్లు ఓవర్ హెడ్ ట్యాంకర్ల చిన్నచిన్న రిపేర్లపై అంచనాల రూపొందించి వెంటనే సమర్పించాలని ఆదేశించారు.కమ్యూనిటీ రక్షిత త్రాగు నీరు వనరులపై ఆర్డబ్ల్యూఎస్ అధికా రుల పూర్తి పర్యవేక్షణ ఉండాలని గ్రామ సచివాలస్థాయిలో ఇంజనీ రింగ్ అసిస్టెంట్లను డిస్ట్రిబ్యూషన్ పైపులైన్ల పర్యవేక్షణను అప్పగించి ఎక్కడా కలుషితనీరు సరఫరాకు ఆస్కారం లేకుండా చర్యలు పటిష్టపరచాలన్నారు.ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లీకేజీ సమస్యలను ఎంపీడీవోలకు తెలిపి పరిష్కారానికి 24 గంటల్లో చర్యలు గైకొనాలన్నారు మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని సురక్షిత త్రాగునీటి వ్యవస్థల పర్యవేక్షణను రెగ్యులరుగా చేపట్టి సురక్షితమైన త్రాగునీటి సరఫరాకు చర్యలు గైకొనాలన్నారు తరచుగా నీటి నమూనాలు సేక రించి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తూ నూటికి నూరు శాతం సురక్షిత త్రాగునీటిని సరఫరా చేయాలన్నారు ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్దేశిత కాలంలో క్లోరినేషన్ తో శుభ్రపర చాలని ఆదేశించారు. త్రాగునీటి పైపులైన్ల పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తే సుమారుగా 60 శాతం సమస్యలు ఉత్పన్నం కావని ఆయన స్పష్టం చేశారు. నమోదైన కేసులపై అధ్యయనం చేసి నమోదు అవ్వడానికి గల కారణాలను అన్వేషించి నివారణ చర్యలు బలోపేతం చేసినట్లయితే మిగిలిన 40 శాతం సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ఈ ప్రక్రియ అంతా ఆగస్టు 31 నాటికి పూర్తి కావాల్సి ఉందన్నారు ప్రజలు చేతులు పరిశుభ్రం చేసుకోవడం కాచిన నీటిని త్రాగాలని,ప్రజలు కలుషిత ఆహారాన్ని తీసుకోరాదని ఆహార కల్తీ పదార్థాలను భుజించరాదని వీటి నిరోధానికి ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతల అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు.గ్రామ స్థాయిలో ఈ ప్రచార కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీలు తమ పరిధిలో విస్తృత అవగాహ నను కల్పించి డయేరియా వ్యాధి ప్రబల కుండా నివారణ చర్యలను బలోపేతం చేయాలన్నారు.. బహిరంగ మలవిసర్జన, చేతుల పరిశుభ్రత లేకపోవడంతో కూడా ఈ వ్యాధి ప్రభలే అవకాశాలు ఉన్నా యని ఈ రెండు అంశాలపై కూడా క్షేత్రస్థాయిలో అవగాహన మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధిక శాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, డి సి హెచ్ ఎస్ కార్తీక్, డి ఐ ఓ సత్యనారాయణ, నోడల్ అధికారి కె భీమేశ్వర రావు, డిపిఒ డి రాంబాబు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ సురేష్ బాబు,డీఈవో కమల కుమారి ఐసిడిఎస్ పిడి ఎం ఝాన్సీ రాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఏ బోసు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,జూన్ 25 (వార్తాప్రభ) :** ఈ సీజన్లో రైతులకు సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో జరిగిన ఇన్పుట్ సబ్సిడీ పంపిణీలో అక్రమాలు తప్పిదాలను తిరిగి పునరావృతం కాకుండా చూడాలన్నారు. బాధ్యులను నిర్ధారించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడిసేవ రామారావు మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ పరసా రాంబాబు చెన్నూరు శేఖర్ బొడ్డు చినబాబు గంధం గోపాలకృష్ణ పంద్రాజు హరిబాబు పంద్రాజు లక్ష్మణరావు సొంటి రాము పరసా చిన్నా కన్నె పోటీ సాయి కిరణ్ అనగాని అంకాలరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే కాగిత జన్మదినోత్సవ వేడుకలు



**పెడన,జూన్ 25 (వార్తాప్రభ) :** పెడన నియోజవర్గం యువ శాసనసభ్యుడు కాగిత కృష్ణప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం నాడు ఘనంగా జరగనున్నాయి. ఎన్నికలు పూర్తయిన తర్వాత తొలి కార్యక్రమం కావటంతో అభిమానులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో కేక్ కటింగ్ లు చేసి తమ ఆనందాన్ని వ్యక్తపరచనున్నారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాత్రం బంటుమిల్లి మండలంలోని నాగేశ్వరరావు పేటలో ఆయన స్వగృహం లోనే అభిమానులకు అందుబాటులో ఉంటున్నారు. ఆయన్ను స్వయంగా కలిసి అభినందనలు తెలిపేందుకు టిడిపి క్యాడర్ మొత్తం సమాయాత్తమవుతుంది.

## వైసీపీ వార్డ్ మెంబర్ రాజీనామా



**విస్సన్నపేట,జూన్ 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన ఐదవ వార్డ్ మెంబర్ పసుపులేటి రాంబాబు వ్యక్తిగత కారణాల వలన రమ రాజీనామా పత్రాన్ని ఇచ్చినట్లు ఎంపీడీవో విజయ కుమారి ధ్రువీకరించారు .ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

## 27న కానూరులో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత దివంగత రామోజీరావు సంస్మరణ సభ

(మొదటి పేజీ తరువాయి)

బృందం అధికారులను ఆదేశించింది. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి.సంపత్ కుమార్ ఈ సంస్మరణ సభకు సంబంధించి చేస్తున్న పలు ఏర్పాట్లను మంత్రులకు వివరించారు. ముఖ్యంగా ప్రధాన వేదిక, దాని ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను, హాజరు కానున్న ప్రముఖులకు సంబంధించి చేస్తున్నవసతి,రవాణా ఇతర ఏర్పాట్లు తదితర అంశాలపై వివరించారు. దివంగత రామోజీరావు జీవిత చరిత్రకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ తోపాటు ఆడియో వీడియో ప్రదర్శన వంటివి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు టి.కస్తూరి భాయి, ఎస్.సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలు నెరవేరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చాం. నాలుగో సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాను. మొదటి పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టును సందర్శించాను...రెండో పర్యటన రాష్ట్ర భవిష్యత్తు అయిన అమరావతిలో పర్యటించాను. ఆ తర్వాత అసెంబ్లీ, కేబినెట్ సమావేశాలు పెట్టుకున్నాం. నా ప్రత్యక్ష దేవుళ్లు అయిన కుప్పం ప్రజలను కలవడానికి వచ్చాను. ప్రజా క్షేత్రానికి వెళ్లేందుకు ఇక్కడి నుండే శ్రీకారం చుట్టాను. కుప్పం ప్రజలకు రుణపడి ఉన్నా. ఐదేళ్లలో మీ రుణం తీర్చుకుంటా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి కుప్పంను అన్ని విధాలా అగ్రస్థానంలో ఉంచుతా. పేదరికం లేని సమాజం నా లక్ష్యం. 1989లో మొదటి సారి కుప్పం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను...అప్పటి నుండి 8 సార్లు వరుసగా గెలిచాను." అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఐదేళ్ల వైసీపీ పాలన ఓ పీడకల..** "2019 నుండి 2024 వరకు ఒక పీడకల. ఐదేళ్లు అరాచకం సృష్టించారు...దౌర్జన్యాలు చేశారు. నా జోలికే వచ్చారు.


**పాస్‌పోర్టు పోయినది**

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, గురునానక్ కాలనీ, డోరు నెం.95రు కాపురస్తులు పుప్పాల రామకృష్ణకోటేశ్వరరావు గారి కుమారుడు పుప్పాల రఘువీర్ అను నేను ది.18-06-2024వ తేదీన చెన్నై నుండి విజయవాడ వచ్చుచుండగా విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టాండ్‌లో హైదరాబాద్‌లో జారీ చేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. L4723836 పోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాసుపోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

సెల్ నెం. 8919673002

# ఆరోగ్య డివిజన్ కోసం ప్రణాళికలు సిద్ధం!!

■ అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో సిల్ట్ తొలగింపు ■ "కమిట్మెంట్"తో పనిచేయడం ప్రధాన లక్ష్యం ■ కొమ్ము వేణు, 45వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆరోగ్య డివిజన్ కోసం పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేసి నిత్య ఆచరణలో పెట్టడానికి విశిష్ట కృషి చేస్తున్నట్లు ప్రజలకు వివరాలను తెలియజేశారు రామగుండం నగర పాలక సంస్థ 45వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణు. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంలో పేరుకుపోయిన చెత్త, సిల్ట్ తొలగించారు కార్పొరేషన్ సిబ్బంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలతో మాట్లాడుతూ...... "కమిట్మెంట్"తో పనిచేయడం తమ ప్రధాన లక్ష్యం అని, గత నాలుగున్నర సంవత్సరాలుగా డివిజన్ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ డివిజనులో అభివృద్ధిని కొనసాగిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు.

# ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర అధ్యక్షుడిగా విశ్వనాధ్!!

■ కార్మికుల హృదయ స్పందనగా కార్యవర్గం ఎన్నిక ■ ఎర్రజెండా తోడుగా పోరాటంతో కార్మికుల సమస్యలు పరిష్కారం ■ కే.విశ్వనాథ్, ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యు.) రాష్ట్ర అధ్యక్షుడిగా కే విశ్వనాధ్ ఎన్నిక అయినట్లు పత్రికా ప్రకటనలో వివరాలను వెల్లడించారు ఆ సంఘ సభ్యులు. ఇల్లందులో 15 మందితో కూడిన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఉపాధ్యక్షులుగా వరదయ్య, మధార్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ తదితరులు ఎన్నికైనట్లు వివరాలు తెలిపారు. కార్మికుల హృదయ స్పందనగా కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు వివరాలు తెలిపారు రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్. ఎర్రజెండా తోడుగా పోరాటంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నూతన కార్యవర్గం పిడికిలి బిగుస్తుంది అని అన్నారు.

# అనారోగ్యం బారిన పడిన అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది

## -శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 25 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కి చెందిన కళావతి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 2,00,000/- రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్- ఎల్ఓసి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావూరి అనిల్,సాంబయ్య,షేక్ జమీర్, అక్కరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మసనం శ్రీను



**చౌటుప్పల్:జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మున్సిపాలిటీ పరిధిలోని 10-11వ వార్డు చెందిన మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ప్రమాణస్వీకారం శ్రీకారం కార్యక్రమంలో పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు.తదునంతరం ఏఐసీసీ రాష్ట్ర నాయకులు మరియు జాతీయ నాయకులు అజయ్ కుమార్,మహేందర్ జోషి,రోహిత్ చౌదరి,హరిహర వేణుగోపాల్,ను కలిసి వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో మంజూరైన నిధులను తన ఘనతగా చెప్పుకోవడం సిగ్గు చేటు

■ రూ.124 కోట్ల నిధులు మీరు తెచ్చారా..!!?? ■ కిన్నెరసాని మంచినీటి పథకం అమలులో చిత్తశుద్ధి లేదు.. ■ బహిరంగ చర్చకు సిద్ధమా.... ■ విలేకరుల సమావేశంలో స్థానిక ఎంఎల్ఏ కూనంనేని పై నిప్పులు చెరిగిన కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : కొత్తగూడెం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసుకుంటున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.మంగళవారం స్థానిక కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలపై సూటిగా స్పందించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతున్నప్పటికీ కొత్తగూడెం మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో కిన్నెరసాని మంచినీటి కోసం నిధులు మంజూరైన వాటిని స్థానిక ఎమ్మెల్యే ఏదో తాను సాధించినట్లు చెప్పుకుంటూ తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని,కిన్నెరసాని మంచినీటి పథకం కోసం రూ. 124 కోట్ల నిధులను తీసుకొచ్చినట్లు తానే సాధించినట్లు ఎమ్మెల్యే కూనంనేని చెప్పుకుంటున్నారని ఇందులో ఎంత మాత్రం వాస్తవం లేదని గత సంవత్సరం తేది:29-09-2023 న పనులు మంజూరు అయ్యాయని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వ హయాంలో కొనసాగుతున్న అమృత్ పథకంలో భాగంగా ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఈ నిధులను గత సంవత్సరం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం ఒక్క కొత్తగూడెం మున్సిపాలిటీకే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 26 మున్సిపాలిటీలకు అక్కడి అవసరాలను బట్టి నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో విడుదలైన నిధులకు గాను టెండర్లను కూడా పిలిచారని స్పష్టం చేశారు.మార్చిలోనే అగ్రిమెంట్ కూడా చేసుకున్న పనులకు తానేదో సాధించినట్లు నియోజకవర్గ ప్రజలను నమ్మించేందుకు ఎమ్మెల్యే కూనంనేని తాపత్రయం పడుతున్నారని అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గ కిన్నరసాన్ని మంచినీటి పథకంలో అనేక సమస్యలు ఉన్నాయని ఏళ్లు గడుస్తున్నా కిన్నెరసాని పైప్ లైన్ లో లీకేజీ సమస్యకు పరిష్కారం మాత్రం చూపడంలో ప్రతి ఒక్కరు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీలో కనీసం కౌన్సిల్ తీర్మానం లేకుండానే నిధుల దుర్వినియోగం జరుగుతుందని,వార్డుల్లో,ప్రధాన రహదారుల్లో తడి చెత్త,పొడి చెత్తను సేకరించినందుకు చెత్త సేకరణ డబ్బాలను మంజూరు చేశారని కానీ ఈ చెత్త సేకరణకు సంబంధించిన విషయంలో కౌన్సిల్ తీర్మానం కూడా జరగలేదని,కాంట్రాక్టర్ ఎవరో...? ఎన్ని నిధులు మంజూరు చేశారో...? కూడా చెప్పాలని,కౌన్సిల్ తీర్మానమే జరిగినప్పుడు ఏ ప్రాతిపదికన నిధులు మంజూరు చేశారో...? చెప్పాలని డిమాండ్.దాదాపు 80 లక్షల రూపాయ రూపాయలు వెచ్చించి చెత్త సేకరణ కోసం ఒక లారీని కొన్నారని సదరు లారీ మాత్రం కొన్ని నెలలుగా అందుబాటులో లేదని ఎద్దేవా చేశారు.చెత్త సేకరించే ట్రాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని,రెండు సంవత్సరాల క్రితం కొత్త ట్రాక్టర్లకు కొనుగోలు కోసం కౌన్సిల్ తీర్మానం చేసినప్పటికీ ఆ దిశగా అడుగులు వేయడం లేదని విమర్శించారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లిఖార్జున్ రావు,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ మహిళ కన్వీనర్ కాటబోయిన వసుంధర,అల్లకొండ శరత్,వినయ్,చరణ్ తదితరులు పాల్గొన్నారు

# న్యూఢిల్లీలో బీజేపీ నేత రవి కుమార్ యాదవ్ విస్తృత పర్యటన

■ పలువురు బిజెపి అగ్ర నేతలకు సత్కారం



**శేరిలింగంపల్లి,జూన్ 25 (వార్తాప్రభ):**ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ ని,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని,మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డి.కే అరుణ ని మంగళవారం బీజేపీ







రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ ఢిల్లీలోని వారి నివాసంలో ప్రత్యక్షంగా కలిసి శాలువతో సత్కరించి వారికి శుభాభివందనాలు తెలియజేశారు.ఢిల్లీలో బీజేపీ ఎంపీ అభ్యర్థులను కలువడం చాలా సంతోషంగా ఉందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు.గచ్చిబౌలి డివిజన్ లో బిజెపి మరింత బలపడడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, శేరిలింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఏల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ.

## - జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ,ఐఏఎస్ ఆదేశానుసారం మంగళవారం జిల్లా వ్యాప్తంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వేల్పుల విజేత ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడి సెంటర్ల పరిధిలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి మన శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా వ్యాధి నిరోధకత లేకుండా ,అనేక జబ్బుల బారిన పడతాడని అనగా గుండె నొప్పి, పక్షవాతం, పుపుస రక్త పోటు, అందత్వం, పిత్తాశయ రాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. కాబట్టి .,అందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉ ందని ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టుల సిడిపిఓ లు , సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు హెల్త్ విజిటర్స్ ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు

# కే.యం ప్రతాప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**కుత్బుల్లాపూర్ జూన్ 25 (వార్తాప్రభ)** : రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ జన్మదిన వేడుకలలో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతాప్ కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, పాషా, షాకీర్, మోయిన్, వెంకటేష్, నసీరుద్దీన్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల సమస్యలపై ప్రత్యేక దృష్టి!!

■ ప్రజల చేత ఎన్నుకోబడిన నేతగా ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ■ అధికారులు, నాయకుల సమన్వయ సహకారంతో డివిజన్ అభివృద్ధి ■ బాల రాజ్ కుమార్, 42వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరపాలక సంస్థ 42వ డివిజన్ పరిధిలో వర్షాకాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు ఆ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తో కలిసి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మీడియాతో మాట్లాడుతూ..... ప్రజల చేత ఎన్నుకోబడిన నేతగా ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తూ పరిష్కార మార్గం చూపిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ అధికారులు, నాయకుల సమన్వయ సహకారంతో డివిజన్ అభివృద్ధికి విశిష్ట కృషి చేస్తున్నామని తెలిపారు. నాలాలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, ఇబ్బందికరంగా మారిన చెట్లను తొలగించి, డ్రైనేజీ సిస్టం శుభ్రపరిచే విధంగా మున్సిపల్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించినట్లు... ఆ పనులను నేరుగా కార్పొరేటరుగా తానే పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# కమిషనర్ సాబ్ హమారా కామ్ జర దేఖో!!

■ డివిజన్లో వీధి దీపాలను పునరుద్ధరించండి ■ నూతన స్తంభాలకు లైట్లను వెంటనే అమర్చండి ■ కన్నూరి సతీష్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** కమిషనర్ సాబ్ హమారా కామ్ జర దేఖో అంటూ విజ్ఞప్తి పత్రాన్ని రామగుండం నగరపాలక సంస్థ కమిషనరుకు అందజేశారు 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. డివిజనులో నూతనంగా ఏర్పాటు చేసిన కరెంటు స్తంభాలకు లైట్లు అమర్చి, వెలగకుండా పాడైనటువంటి వీధిలైట్లను పునరుద్ధరించాలని విజ్ఞప్తి పత్రంలో కోరినట్లు వివరాలను మీడియాకు వెల్లడించారు కార్పొరేటర్. కేంద్ర ప్రభుత్వం రామగుండం రైల్వే స్టేషన్ సుందరీకరిస్తున్నదని అయితే రైల్వే స్టేషన్ ప్రాంతంలోని ప్రధాన వీధిలో లైట్లు లేకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారినది అని ఆవేదన వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా డివిజన్లో సమస్యలను పరిష్కరించి ప్రజలకు వెలుగులు ప్రసాదించాలి అని డిమాండ్ చేశారు కార్పొరేటర్.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ గొప్ప ఆలోచనపరుడు!!

■ ఒక ఆలోచన దేశంలో సమూల మార్పులకు నాంది ■ కందుల సంధ్యారాణి, రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి



**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా రామగుండం నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి గోదావరిఖనిలో శ్యాం ప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఒక ఆలోచన దేశంలో సమూల మార్పులకు నాంది పలుకుతుంది అని తెలిపారు. దేశం ఐక్యత, సమగ్రత, ఆత్మగౌరవం కోసం శ్యామ్ ప్రసాద్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఆయన తన జీవితమంతా జాతి పురోగతి, కీర్తి కోసం అంకితం చేశాడని కొనియాడారు. భారతదేశ సార్వభౌమత్వం, విద్య కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన త్యాగం, అంకితభావం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాంప్

**వేములవాడ, జూన్25 (వార్తాప్రభ)** : ఫార్చున్ మెడ్ కేర్ హాస్పిటల్లి కరీంనగర్ వారి దశాబ్ది వేడుకల సందర్భంగా నేడు బుధవారం వేములవాడ పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఒక ప్రకటనలో తెలిపారు.క్యాంప్ లోగుండె స్కానింగ్ (2డి ఈకో టెస్ట్ ఉచితంగా చేయబడునని, అలాగే బిపి, ఈసీజీ షుగర్ పరీక్షలు చేయబడునని, బార్ అసోసియేషన్ సభ్యులతోపాటు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.

# ఎడిటోరియల్

## జగన్ మోడీ సైడేనా...?

లోక్ సభ స్పీకర్ కి అనూహ్యంగా ఎన్నికలు వచ్చిపడ్డాయి. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా దేశ అత్యున్నత పార్లమెంట్ కి సంబంధించి సభాపతికి ఎన్నిక జరగబోతోంది. దాంతో ఎన్డీయే కూటమి నుంచి మాజీ స్పీకర్ ఓం బిర్లా ఉన్నారు. అలాగే ఇండియా కూటమి నుంచి కేరళకు చెందిన కేంద్ర మాజీ మంత్రి కె సురేష్ ఉన్నారు. ఇండియా కూటమికి 232 మంది ఎంపీల బలం ఉంటే ఎన్డీయేకు 290కి పైగా ఎంపీల బలం ఉంది. అయితే న్యూట్రల్ గా ఉన్న పార్టీలు ఈ ఎన్నికల్లో ఎటు వైపు అన్న చర్చ ముందుకు వస్తోంది. వైసీపీ న్యూట్రల్ గా ఉంది. అటు ఎన్డీయే స్టాండ్ కానీ ఇటు ఇండియా స్టాండ్ కానీ తీసుకోకుండా ఉంది. లోక్ సభలో ఎన్డీయేకు నలుగురు ఎంపీల బలం ఉంది. హోరాహోరీగా సాగే ఈ పోరులో ఇండియా కూటమి న్యూట్రల్ పార్టీల మీద ఆశలు పెట్టుకుంది. అదే విధంగా బీజేపీ సొంత బలం 240 అనే చూస్తోంది. ఆ మిగిలిన ఓట్లు ఎటు నుంచి ఎటు అయినా మారుతాయని ఆశిస్తోంది. స్పీకర్ పదవికి తీసుకుంటే టీడీపీకి మోజు ఉంది. అలాగే జేడీయూ కూడా కోరింది. కానీ వీరిని కాదని తమ వారికే బీజేపీ చాన్స్ ఇచ్చింది. దాంతో ఎన్డీయే మిత్రులలో అసంతృప్తి ఏమైనా ఉండొచ్చు అని భావిస్తోంది. అయితే ఇంత తొందరగా ఎన్డీయే కూటమి మిత్రులు బయట పడకపోవచ్చు. అయితే ఇండియా కూటమి ఆశించినట్లుగా ఒడిషా నుంచి బిజూ జనతాదళ్ కి ఉన్న ఏకైక ఎంపీ, అలాగే వైసీపీల మద్దతు మరికొన్ని చిన్న పార్టీలను నమ్ముకుంది. స్పీకర్ ఎన్నికల్లో గెలవడానికే ఇండియా కూటమి చూస్తుంది. ఒక వేళ కాకపోయినా తనకు వచ్చే ఓట్ల నంబర్ ని ముందుంచి మోడీ సర్కార్ ని భయపెట్టడానికి చూస్తుంది. రానున్న రోజులలో స్ట్రాంగ్ అపోజిషన్ గా ఉండడానికి చూస్తుంది. ఈ క్రమంలో ఏ చిన్న అవకాశాన్ని వదులుకోరాదని ఇండియా కూటమి చూస్తుంది. మరి వైసీపీ పొలిటికల్ స్టాండ్ ఏంటి అన్నది చూడాలి. ఏపీలో ఎన్డీయే కూటమి కట్టి జగన్ ని గద్దె దింపింది బీజేపీ. ఇపుడు అందులో టీడీపీ జనసేన ఉన్నాయి. ఆ పార్టీతో పాటుగా ఎన్డీయే కూటమికి వైసీపీ మద్దతు ఇస్తుందా అన్నది ఒక ప్రశ్న. అలా వీలు కాకపోతే ఇండియా కూటమికి మద్దతుగా నిలుస్తుందా అంటే అసలు చెప్పలేని పరిస్థితి. వైసీపీ అయితే ఈ రెండూ కాకుండా మరో మార్గం ఎంచుకునే వీలు ఉంది అని అంటున్నారు. అదేంటి అంటే ఓటు వేయకుండా మౌనంగా ఉండిపోవడం. అలా చేసినా ఇండైరెక్ట్ గా ఎన్డీయే కూటమికే లాభం. అయినా సరే డైరెక్ట్ గా టీడీపీ జనసేన ఉన్న ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వకుండా ఈ రూటే బెటర్ అని వైసీపీ అనుకుంటే మాత్రం ఇండియా కూటమిని నిరాశే. కానీ ఫ్యూచర్ పాలిటిక్స్ ని దృష్టిలో ఉంచుకుని వైసీపీ ఇదే చేస్తుందని అంటున్నారు. ఎందుకంటే ఇవాళ ఉన్న రాజకీయం రేపు ఉండకపోవచ్చు. అందువల్ల ఎన్డీయేకు దూరంగా కాకుండా దగ్గర కాకుండా వైసీపీ తన వైఖరిని స్పీకర్ ఎన్నిక వేళ బయటపెట్టవచ్చు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## అభివృద్ధి పనులపై అధికారులు అలసత్వం- ఎస్ఎఫ్ఐ!!!




**మచిలీపట్నం జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయానికి విద్యార్థుల సమస్యలు, హాస్టల్ బిల్డింగ్, రోడ్లు నిర్మాణం ఇతర మౌలిక వసతులు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు కృష్ణా యూనివర్సిటీ ఉపకులపతి "జ్ఞాన మని" ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.. వైస్ ఛాన్సలర్ గా పదవి స్వీకరించి 12 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఏమి అభివృద్ధి చేయలేదు. 12 నెలల క్రితం విద్యార్థి నాయకులు వెళ్లి వినతి పత్రం ఇస్తే పనులు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పుడు వెళ్లి అడుగుతే నాకు ఏం సంబంధం లేదు అని దీటుగా సమాధానం చెబుతున్నారు. అక్కడికి వెళ్లినటువంటి విద్యార్థి నాయకులు పై మండిపడ్డారు. అలాగే వసతి గృహాలు నిర్మాణం చేస్తామని హామీ ఇస్తే దానిని అమలు చేయలేకపోయారు . తక్షణమే యూనివర్సిటీ హాస్టల్ పనులను పున ప్రారంభించాలని కోరడమైనది. అలాగే విద్యార్థులకు సప్లిమెంటరీ ఫీజుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు దీనిని తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఉపకులపతిగా ఉన్నటువంటి జ్ఞానమని ని తొలగించాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తునము లేని పక్షంలో విద్యార్థులందరూ ఐక్యమయి ఆందోళన కార్యక్రమం చేస్తామని చెప్పడం జరిగింది. దీనిపై విద్యాశాఖ అధికారులు, విద్యాశాఖ మంత్రి తక్షణమే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు వి.కీర్తి, సహాయ కార్యదర్శి ఎస్. సమీర్, కమిటీ సభ్యులు సాయి, జఫ్ఫా నియా జకర్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



పశ్చిమ గోదావరి కలెక్టర్ గా నియమితులైన చదలవాడ నాగరాణి మంగళ వారం రాష్ట్ర సచివాలయంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం వీరు సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ గా ఉన్నారు. **-వార్త ప్రభ, అమరావతి**

## టౌన్ ప్లానింగ్ స్కీములు మెగా పట్టణాల అభివృద్ధికి ఎంతో ఉపయోగం

■ ఆంధ్రప్రదేశ్ కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ మాజీ డైరెక్టర్ వి.రాముడు



**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ గవర్నర్ పేటలోని స్థానిక ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెంటర్ (కె.ఎల్.రావ్ భవన్) లో మంగళవారం ఇంజనీర్ ఎమ్.లింగేశ్వరరావు 14వ ఎండోమెంట్ ఉపన్యాసాన్ని ఆంధ్రప్రదేశ్ కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ రిటైర్డ్ డైరెక్టర్ వి.రాముడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన లబ్దిదారులతో టౌన్ ప్లానింగ్ స్కీమ్ సమర్ధవంతంగా అమలుచేసి రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయటమే కాకుండా భూములు ఇచ్చిన లబ్దిదారులకు రోడ్డు ప్రక్కనే దామాషా ప్రకారం స్థలాలు ఇవ్వటం జరిగిందని, దీనివలన ఒక్క సంవత్సర కాలంలోనే మూడు రెట్లు రేట్లు పెరిగి లబ్దిదారులకు ప్రయోజనం కలిగిందని అహ్మదాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి 3,000 ఎకరాలు భూమి మిగిలిందని దీని వలన గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ఉపయోగం జరిగిందని అన్నారు. ఎ.పి.సి.ఆర్.డి.ఎ. చీఫ్ ప్లానింగ్ ఆఫీసరుగా కూడా అమరావతి కాపిటల్ ప్లానింగ్ ప్రక్రియలో కూడా వి.రాముడు పాల్గొన్నారు. టౌన్ ప్లానింగ్ స్కీములవల్ల ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, అనంతపురం తదితర ప్రధాన పట్టణాల్లో కలిగే ఉపయోగాలను సవివరంగా విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ డాక్టర్ సి.వి.శ్రీరామ్, సెక్రటరీ డాక్టర్ ఎం.ఎల్.ఎస్. దేవకుమార్ మరియు ఇంజనీరింగ్ నిపుణులు దొడ్డపనేని రమేష్ కుమార్, ఆళ్ళ వెంకటగోపాల కృష్ణారావు, ప్రముఖ బిల్డర్ సి. హెచ్.నాగమల్లేశ్వరరావు, ముంబాయి మాజీ ఛీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అడుసుమిల్లి ఉమాతో పాటు అనేకమంది ఇంజనీరింగ్ ప్రముఖులు పాల్గొన్నారు.

## విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు హర్షణీయం

■ దళిత రత్న పరిశపోగు రాజేష్.




**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నవ్యాంధ్ర రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్ టి, బి సి ,మైనార్టీల పేద విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించుటకై విదేశాలకు వెళ్లే పథకానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య విధానంగా పేరు మారుస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ నిర్ణయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళిత రత్న పరిశపోగు రాజేష్ పత్రిక ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు . ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మారుసులను అవమానించే విధంగా తీసుకున్న నిర్ణయాల వలన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 ఎమ్మెల్యే సీట్లకు పరిమితం కావలసి వచ్చిందని రాజేష్ హేళన గా వ్యాఖ్యానించారు . సమాజంలో దళితుల ఆత్మగౌరవంతో తల ఎత్తుకొని తిరిగేలా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అభిప్రాయపడ్డారు దళితుల ఆరాధ్య దైవంగా భావించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు విదేశీ విద్యకు పెట్టడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాజేష్ అన్నారు.

## డంపింగ్ యార్డుగా మారుతున్న సి ఎన్ జి బ్యాంకు పక్కని బుడమేరు కట్ట

■ నగరంలో సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాలు ఆన్ లోడుకి ఇదే అడ్డా

■ దుర్గంధం భరించలేక పోతున్న శివశక్తి నగర్ వాసులు



**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ శానిటరీ విభాగం సిబ్బంది అతి తెలివి శివశక్తి నగర్ వాసులకు శాపంగా మారింది. అక్కడ చెత్త ఎత్తు ఇక్కడ డంపింగ్ చెయ్యి అన్నట్లుగా నగరంలో చెత్తా చెదారం చెత్త వాహనాల్లో కి ఎత్తి శివశక్తి నగర్ సమీపంలో బుడమేరు కట్ట పై పారేస్తున్నారు. సి ఎన్ జి బంకు ఎదురుగా ఉన్న బుడమేరు కాలువ కట్ట కి రెండు వైపులా డంపింగ్ చేస్తున్నారు. మున్సిపల్ కార్పోరేషన్ కి చెందిన చెత్త వాహనాలు ఇక్కడ డంపింగ్ చేయడం మొదలెట్టగానే నగరంలో లెట్రిన్ వ్యర్థాల ట్యాంకులు కూడా తాము లోడు చేసుకున్న మలమూత్రాల వ్యర్థాలు పైపుల ద్వారా ఇక్కడే వదిలేస్తున్నారు. దాంతో శివశక్తి నగర్ లోని విఘ్నేష్ హైట్స్,అస్త్ర అపార్ట్మెంట్, సాయి అమరావతి హైట్స్ నివాసితులకు ఈ దుర్గంధం నరక ప్రాయంగా మారిందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. ఇలాంటి డంపింగ్ చర్యలు పాల్పడిన వారిపై మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తగినంత చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేకుండా అస్తవ్యస్తంగా అనధికార డంపింగ్ చర్యలకు పాల్పడే వారికి తామంతా అందిన వారిని అందినట్టుగా దేహశుద్ధి చేయడానికి వెనుకాడబోమని ఆ తరువాత ఎదురయ్యే శాంతిభద్రతల విఘాతానికి తాము భాద్యులం కామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## పిఎస్ సిఎమ్ఆర్ కళాశాలలో డి ఎస్ టి, ఎస్ ఈ ఆర్ బి అండ్ ఏ ఎన్ ఆర్ ఎఫ్ వారి సౌజన్యంతో ఘనంగా 5 రోజుల వర్క్ షాప్ ప్రారంభం




**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతదేశం సెమీ కండక్టర్ రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సి.ఎ చిట్టా అమర్ సుధీర్ అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఈ. సి. ఈ. విభాగం ఆధ్వర్యంలో సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో ఐదు రోజుల వర్క్ షాప్ ఆన్ సీమాస్-మెన్స్ ఇంటిగ్రేటెడ్ సెన్సార్ టెక్నాలజీ మంగళవారం ప్రారంభమయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రెసిడెంట్ చలువాది మల్లికార్జున రావు మాట్లాడుతూప్రపంచ వ్యాప్తంగా సాధిస్తున్న సాంకేతిక ఫలాలు సామాన్యులకు చేరువైనప్పుడే వాటికి సార్థకత లభిస్తుందని తెలిపారు. కళాశాల ట్రెజరర్ కే. రాఘవయ్య మాట్లాడుతూ ఆరోగ్య భద్రత మరియు వాతావరణ వివరాల గురించి తెలిపే సెన్సార్లు యొక్క వర్క్ షాప్ నిర్వహించినందుకు అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ తమ రంగాల్లో వస్తున్న మార్పులను అధ్యయనం చేయాలన్నారు. దీనికి సెమీ కండక్టర్స్ ఎంతో ఉపయోగపడు తుందనితెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య వ్యక్తిగా హాజరైన డాక్టర్ కే. శ్రీనివాసరావు, ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఈ.సీ. ఈ, కేఎల్ విశ్వవిద్యాలయంవారు మాట్లాడుతూ కాంప్లిమెంటరీ మెటల్ ఆక్సైడ్ సెమీ కండక్టర్స్ మరియు మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టం గురించి మరియు వాటి ఉపయోగాల గురించి వివరించారు. డాక్టర్ పి. దీపక్ కుమార్ అమృత స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, అమరావతి వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తమరంగాలకు సంబంధించి వస్తున్న ఆవిష్కరణను తెలుసుకొని వాటిపై పట్టు సాధించాలని సూచించారు. ఈ.సీ.ఈ. విభాగాధిపతి డాక్టర్ ఎం. రంగారావు గారు మాట్లాడుతూ వర్క్ షాప్ నిర్వహించేందుకు ప్రోత్సహించిన కళాశాలమేనేజ్మెంట్ని మరియు స్పాన్సర్షిప్ అందజేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల కార్యదర్శి సి.ఏ. చిట్టా అమర సుధీర్ , ట్రెజరర్ కే. రాఘవయ్య , ప్రిన్సిపల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. పతాంజలి శాస్త్రి , డాక్టర్ విజయ్ దుర్గాప్రసాద్ , ఈ.సీ.ఈ. విభాగాధిపతి డాక్టర్ఎం. రంగారావు , కన్వీనర్ డాక్టర్ పి. అశోక్ కుమార్ , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ వేళ అప్రమత్తంగా ఉండండి.

■ పంటలకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఏం.ఎల్. ఏ . ఆదేశాలు

■ ఇరిగేషన్, విద్యుత్ రంగాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గన్నవరం నియోజకవర్గ శాసన స భ్యులు యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఖరీఫ్ సాగు ప్రారంభం అవుతున్న వేళ గన్నవరం నియోజకవర్గ పరిధిలోని రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులకు సకాలంలో సాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ ఉన్నతాదికారులను యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. పట్టిసీమ కాలువ ద్వారా మెట్ట ప్రాంత భూములకు సాగునీరు అందించేందుకు ఏయే ప్రాంతాల్లో మోటర్లు అవసరమౌతాయో క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పంటకాల్వల పూడికతీత పనులు చాలా కాలంగా పెండింగ్ ఉన్నందున వాటిని వెంటనే బాగుచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. రైతు సంఘాల నేతలు, ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## భారతీయజనతాపార్టీఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా ర్యాలీ




**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా మంగళవారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా బీజేపీ శాఖ ఆధ్వర్యంలో చిట్టి నగర బంగారయ్య కొట్టు సెంటర్ నుండి కేబీఎన్ కాలేజీ హిమాలయ హోటల్ వరకు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం కార్యక్రమాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయజనతాపార్టీ సీనియర్ నాయకులు ఆనాడు ఎమర్జెన్సీ కాలంలో జైలుకు వెళ్ళినటువంటి నాయకులు వామరాజు సత్యమూర్తి, ఎన్టీఆర్ జల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కోలపల్లి గణేష్ ,భోగవల్లి శ్రీధర్,బిజెపి సీనియర్ నాయకులు బొడ్డు నాగలక్ష్మి,పియూష్ దేశాయ్ ,నున్న కృష్ణ,దేవిన హరి ప్రసాద్,పచ్చిపులుసు ప్రసాద్ మారుతీ తదితర నాయకులు పాల్గొన్నారు. తదనంతరం కేబీఎన్ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకు ఎమర్జెన్సీ డే గురించి ఆ నాటి కాలమాన పరిస్థితుల గురించి, ఇందరాగాంధీ 1975 జూన్ 25 తేదిన ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నాయకులను ఎ విధంగా జైల్లలో నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసారో ఈ సందర్బంగా వామరాజు సత్యమూర్తిగారు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ,ప్రధాన కార్యదర్శి భోగవల్లి శ్రీధర్ ,జొన్న విత్తుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐదో రోజుకు చేరిన చిట్టినగర్ శ్రీవారి త్రయోదశి బ్రహ్మోత్సవాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిట్టినగర్ లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి త్రయోదశ బ్రహ్మోత్సవాలు ఐదోవ రోజుకు చేరాయి. మంగళవారం ఉదయము శ్రావణ నక్షత్రము సందర్భముగా ధ్రువమూర్తి, ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకము, వసంతోత్సవము, అవభ్రథోత్సహము, చక్రస్నానం అనంతరము పూర్ణాహుతి కార్యకమములు నిర్వహించారు. సాయంత్రము 7 గంటల నుండి ఉత్సవమూర్తులను ఆలయము మాడవీధులలో ద్వాదశ ప్రదక్షణములు అనంతరము స్వామివారి పవళింపుసేవ జరిగింది. మాడవీధులలో జరిగిన స్వామివారి ఊరేగింపు కార్యక్రమములో ఆలయ కమిటీ సభ్యులు మరియు వందలాది సంఖ్యలో భక్తులు పాల్గొని గోవిందనామాలతో మారుమోగిన్నవి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిల్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (న్యాయవాది), ఉపాధ్యక్ష్యులు మరుపిల్ల సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, కార్యవర్గ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, పోతిన బేసి కంటేటేశ్వరుడు, పోతిన సాంబశివరావు, భోగవల్లి శ్రీదర్, శ్రీమతి తమ్మిన సూర్యకుమారి, పణుకు రమా, ఈది ఎల్లారాజారావు, మజ్జి ఈశ్వరరావు, కామందుల నరసింహారావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్లా విజయకుమార్, బేవర సాయి సుధాకర్, గూడేల రామకృష్ణ (ఆర్ కె) తదితరులు పాల్గొన్నారు

## అధికారులతో మంత్రి సవితమ్మ సమీక్షా సమావేశం

**విజయవాడ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి సవితమ్మ చాంబర్ లో మంగళవారం బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా బీసి సంక్షేమ శాఖ కు సంబందించిన బీసీ భవనాలు, బీసీ రెసిడెన్సీయల్ పాఠశాలల భవనాలు నిర్మాణం గురించి చర్చించారు.

# డంప్ చేసిన అక్రమ భారీ మట్టి సీజ్...

■ అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి





**వలిగొండ:జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో గత వారం రోజుల నుండి కాసనోని కుంట నుండి జెసిబిల సాయంతో 70 ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా సుమారుగా 2000 ట్రిప్పుల మట్టిని సర్వేనెంబర్ 624 లో డంపు చేసి నిల్వ చేసిన మట్టిని వలిగొండ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తన రెవెన్యూ సిబ్బందితో ఇరిగేషన్ అధికారులు మట్టిని పంచనామ నిర్వహించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ అధికారులతో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళలో జెసిబిల సాయంతో రాత్రిపూట ట్రాక్టర్లతో మట్టిని నిలువ చేయడంతో స్థానికుల సమాచారం మేరకు మట్టిని సీజ్ చేయడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు.వారి వెంట ఆర్ఐలు మనోహర్,కరుణాకర్,ఇరిగేషన్ ఈఈ శిల్ప సిబ్బంది వీఆర్ఏ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వసంత యువసేన ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మత్తులు



**రెడ్డిగూడెం జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:రెడ్డిగూడెం మండలం కుదప తండా లో రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడి నీళ్లు నిలిచి ఉన్నాయి దీంతో తండావాసులు వెళ్ళటానికి రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న విషయం తెలుగుదేశం పార్టీ నాయకులు దృష్టికి తీసుకురావడంతో మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో గ్రావెల్ తో ఆ గుంతని పూడ్చి లెవెల్ చేసే తండావాసులకు ఉన్న ఇబ్బందిని తొలగించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తండా టీడీపీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్లక్ష్య వైఖరితో కైకలూరు పంచాయతీ అధికారులు.

■ రోడ్డుపై ఒకపక్క చెత్త ఒకపక్క రోడ్డు ఆక్రమణ.

■ తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.



**కైకలూరు జూన్ 25 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరు పట్టణంలోని ఏలూరు రోడ్డు లో సిఎన్ఆర్ గార్డెన్ దాటిన తర్వాత పంచాయతీ అధికారులు నిర్లక్ష్య వైఖరితో రోడ్డుపై ఒకవైపు చెత్త రోడ్డుకు ఒకవైపు ఆక్రమణ జరిగిన పంచాయతీ అధికారులు పట్టి పట్టానట్లుగా, చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రయాణికులు రోడ్డుపై చెత్త వేయడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. పై అధికారులు వెంటనే స్పందించి, కైకలూరు ఏలూరు రోడ్ లో రోడ్డు ఆక్రమణదారులను నోటీసులు ఇచ్చి రోడ్డు ఖాళీ చేయించవలసిందిగా కైకలూరు ప్రజలు కోరుచున్నారు. అదేవిధంగా పంచాయతీ వారు తక్షణం స్పందించి రోడ్డుపై ఉన్న చెత్తను తీసివేసి ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చూడవలసిందిగా ప్రయాణికులు కోరుతున్నారు. ఇకనైనా రోడ్డుపైకి పంచాయతీ అధికారులు చెత్త రాకుండా చూసి ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కైకలూరు ప్రజలు విజ్ఞప్తి చేయుచున్నారు.

మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి

# 70 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,





**కీసర,నాగారం,జూన్,:25:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు స్వచ్ఛంద సంస్థ ఫ్యాషన్ వారి ఆధ్వర్యంలో మాజీ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మల్లారెడ్డి తో కలిసి 70 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, ఈ కార్యక్రమానికి నాగారం వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ పంగహరి బాబు, కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ కోటితీర్థం రైతులు ఆవేదన

■ గడువు ఉండగా వేలంపాటపై రైతుల ఆగ్రహం ■ రాజకీయంగా దెబ్బ తీసేందుకే ఈ పన్నాగం...రైతు రామయ్య ■ ఏడాది గడువుకు 36000 కట్టించుకున్నారు



**చేజర్ల జూన్ 25 (వార్తాప్రభ)** కోటితీర్థ గ్రామంలోని కోటేశ్వర ఆలయంకు చెందిన ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో 250 ఎకరాలు ఆలయ భూములు ఉన్నాయి. ఈ ఆలయ భూములు సాగు చేసుకున్న వారి నుండి వేలం పాట ద్వారా వచ్చిన సొమ్మును ఆలయ అర్చకులకు తదితర ఆలయ ఖర్చులకు ఈవో మరియు ఆలయ చైర్మన్ ద్వారా ఉపయోగించే వారు. అయితే కోటితీర్థం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన రామయ్య మరియు రత్తయ్య ఇద్దరు కలిపి ఆలయ భూములను సాగు చేస్తున్నారు. ఈ భూమికి వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి గడువు ఉండటంతో ఇటీవల ఆ ఆలయ భూములలో 6.50 ఎకరాలు పంటలు వేసేందుకు పొలంలో దుక్కు దున్ని నారు వేసేందుకు సాగు చేసుకుంటున్న తరుణంలో ఇటీవల సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించిన ఆత్మకూరు ఎమ్మెల్యే కి దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులుగా ఆనం రామనారాయణ రెడ్డి ఉండటంతో కోటితీర్థం గ్రామానికి చెందిన వైసిపి పార్టీకి చెందిన ఆ ఇరువురిని ఇబ్బంది పెట్టే విధంగా గడువు ముగియక ముందే వేలంపాటకు దేవదాయ శాఖ అధికారులు దండోరా వేయడంతో ఆ రైతులు ఒక్కసారిగా ఖంగుతిన్నట్లు






అయింది. ఇదే మిటని ఆ రైతులు మీడియా మిత్రులను ఆశ్రయించి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విధంగా రైతులు మాట్లాడుతూ మూడేళ్లకు ఒకసారి శివరాత్రికి ముందు వేలంపాటలో పెట్టే వారిని అలాంటిది ఇప్పుడు వేలంపాటలు నిర్వహించడంపై కక్షపూరితంగా వైసిపి వారిని ఇబ్బంది పెట్టే విధంగా వేలంపాటలు నిర్వహి స్తున్నారని ఆ రైతుల తీవ్రంగా మండిపడుతున్నారు. రాజకీయంగా దెబ్బ తీసేందుకే ఈ విధంగా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్త పరిచారు. మా దగ్గర వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి గడువు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకువెళ్లి అవసరమైతే న్యాయస్థానంను ఆశ్రయిస్తామని తెలిపారు. రైతు రామయ్య మాట్లాడుతూ 2021 నుండి 2023 వరకు వేలంపాట పాడేమని ఆ విధంగానే మేము పంటలు వేసుకుని సాగు చేసుకుం టున్నామని 2024 ఫిబ్రవరి నాటికి దీనిని గడువు పొడిగిస్తున్నట్లు మా దగ్గర 2.40 ఎకరాలకు 36000 సంవత్సరానికి డబ్బులు కట్టించుకున్నారని ఆ విధంగా మాకు రసీదులు కూడా ఇచ్చారని ఇప్పుడు ఇలా చేయడం ఎంతవరకు సమంజసం అని వారు పేర్కొన్నారు. కూలీ చేసుకుంటూ నేను ఆ డబ్బులు కట్టినానని తెలిపారు. ఇదంతా అధికారులు పరిశీలించి మాకు న్యాయం చేయాలని మేము కోరుతున్నామని మీడియా ముఖముగా తెలియప రుస్తున్నామని వారు పేర్కొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న మరో వ్యక్తి నగర బహిష్కరణ

■ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నగర పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ,

**విజయవాడ పశ్చిమ జూన్ 25 : (వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, మత్తుపదార్ధాలను సేవించి అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సృష్టిస్తున్న అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ ఏరియాకు చెందిన ఉప్పుగళ్ళ సాయి మహేష్ ఎలియాస్ నాని(25 ) యొక్క నగర బహిష్కరణను మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష ఆదేశాలు జారీ చేశారు. పైన తెలిపిన ఉప్పుగళ్ళ సాయి మహేష్ ఎలియాస్ నాని (25 సం.) వివిధ నేరాలకు సంబంధించి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడా తమ నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడం వలన మరియు నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలుగ జేస్తున్నందున వీరిని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి నుండి బహిష్కరించారు. నగరంలో ఉన్న చెడునడత కలిగిన వ్యక్తులపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగింది. వీరు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో చెడు నడత కలిగిన వ్యక్తులు ప్రజా జీవనానికి భంగం కలిగించటంగాని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న పక్షంలో వారిని ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా నేర ప్రవృత్తిని మార్చుకోకుండా నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి అటువంటి వారి సమాచారం సేకరించి నగర బహిష్కరణ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ తెలియజేసారు.

# రైతు భరోసా పథకం సాగు చేస్తున్న రైతులకే అందించాలి

## రైతు భరోసా పథకంపై రైతులు అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలియజేయాలి- మంత్రి తుమ్మల



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25 (వార్తాప్రభ)** :,రైతు భరోసా పథకంపై రైతులు అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలియజేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను కోరారు. మంగళవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ లో రైతు నేస్తం అనే కార్యక్రమం ద్వారా ఐదు రైతు వేదికలలో పాల్గొన్న రైతులతోఆయన మాట్లాడారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక రైతు వేదిక చొప్పున ఐదు రైతు వేదికల్లో లక్ష్మీదేవి పల్లి,కోయగూడెం, ములకలపల్లి,బూర్గంపాడు, చర్ల లో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మీదేవి పల్లి రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. మన జిల్లాలో పాల్గొన్న 434 మంది రైతులు మాట్లాడుతూ రైతు భరోసా ద్వారా సాగు చేస్తున్న వారికి మాత్రమే లబ్ధి చేకూరాలని, రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా వర్తింప చేయవద్దని విజ్ఞప్తి చేసి, వ్రాతపూర్వకంగా నివేదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏ డి ఏ లు రమేష్, రవికుమార్, అరుణ్ బాబు, దీపక్ ఆనంద్, సాయినారాయణ మరియు వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు హాజరయ్యారు.

# నిర్మాణ పనుల ను త్వరగా ప్రారంభించాలి- కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో నిర్వహించిన సమావేశం లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ అమరవీరుల స్థూపం,కెస్లాపూర్ నాగోబా దేవాలయాల నిర్మాణం పనులు త్వరగా ప్రారంభించి మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రెండింటి నిర్మాణ పనుల కు రెండు కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్థూపం వద్ద కాంపౌండ్ వాల్,బోర్ వెల్,పంప్ సెట్,స్ట్రీట్ లైట్స్,షెడ్స్,స్థూపం చుట్టూ స్టెప్స్,తదితర నిర్మాణ పనులు అలాగే నాగోబా దేవాలయ నిర్మాణ పనుల్లో కమ్యూనిటీ హాల్, టాయిలెట్స్,బోర్ వెల్,పంప్ సెట్స్, స్టెప్స్,విద్యుత్ దీపాలు,తదితర పనులు సెప్టెంబర్ 30 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీటికి సంబంధించి అగ్రిమెంట్ జరిగి 15 రోజులు గడుస్తున్న ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదన్నారు. ఎక్కువ మంది లేబర్లతో త్వరగా ప్రారంభించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఉట్నూర్ మండల పరిధిలోని అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ద్వార చేపడుతున్న నిర్మాణ పనులు,అడిషనల్ క్లాస్ రూమ్ లు, ఏకరూప దుస్తులు,ఐటిడిఏ ద్వార మేజర్ వర్క్స్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**కుత్బుల్లాపూర్ జూన్ 25 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్గాజులరామారం ప్రభుత్వ పాఠశాలలో మెట్కాన్ గూడ కు చెందిన శ్రీశైలం యాదవ్ సోదరుడు కిట్టు జ్ఞాపకార్థం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాల ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ సంజీవ్ రెడ్డి, సంతోష్ ముదిరాజ్, జగన్, అమీర్, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ వారి కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లీడర్ కుటుంబానికి రాష్ట్ర నాయకుల పరామర్శ!!

## పెద్దెల్లి ప్రకాష్ మాతృమూర్తికి శ్రద్ధాంజలి ఘటించిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ లీడర్ కుటుంబానికి రాష్ట్ర నాయకుల పరామర్శ కొనసాగుతున్నది. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్ మాతృమూర్తి మరణానంతరం గత తొమ్మిది రోజులుగా ఆయన కుటుంబానికి పలు పార్టీల నాయకులు తన మాతృమూర్తికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కుటుంబ పరామర్శ చేస్తున్నారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. మంగళవారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ దొమ్మాటి సాంబయ్య ప్రకాష్ మాతృమూర్తి చిత్రపటం ఎదుట పుష్ప గుచ్చం నుంచి శ్రద్ధాంజలి ఘటించారు. తిరుపతి రెడ్డి, బిక్షపతి, రమేష్, సంపత్ కుమార్, లావణ్య, శ్రీను, మల్లేష్, శంకర్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించిన డిప్యూటీ మేయర్



**నిజాంపేట్ జూన్ 25 (వార్తాప్రభ)** : పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా నిజాంపేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల గురించి తెలియజేస్తూ తరగతి గదులు, గ్రౌండ్ బోర్, స్కూల్ బెంచ్ లు, సౌకర్యాలు కల్పించాలని ఆయన ని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం డిప్యూటీ మేయర్ పీఎంశ్రీ నిధులు ద్వారా మంజూరు అయినా సైన్స్ ల్యాబ్ పనులును సందర్శించి నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రఘునాథ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

■ తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

**తొర్రూర్ జూన్ 25(వార్తా ప్రభ)** స్థానిక పట్టణ అభివృద్ధిలో భాగంగా ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి, ఇరువైపులా 100 ఫీట్ల రహదారి నిర్మాణ పనులు గత 15 రోజులుగా చేపడుతున్నామని తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. సీఎం డెవలప్మెంట్ ఫండ్ క్రింద అసెంబ్లీ ఎన్నికలకు ముందే 11 కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి రోడ్డుకు సాంక్షన్ చేయడం జరిగిందని, గత కొద్ది రోజులుగా ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వల్ల ఇట్టి పనులను నిలిపివేయడం జరిగిందని, ఎన్నికల కోడ్ మూయగానే ఆర్ అండ్ బి రహదారిని 100 ఫీట్లుగా నిర్మాణం చేయుటకు పనులను వేగవంతం చేశామని ఆయన తెలిపారు. పట్టణంలోనే ఉన్న ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించి నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా, 100 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేటట్లు ఎలాంటి అవాంతరాలు సృష్టించకుండా అందరూ సహకరించాలని, ఆయన కోరారు. ఎవరైనా అభివృద్ధి పనులకు ఆటంకం కల్పిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. కొంతమంది వ్యక్తులు రోడ్డు నిర్మాణ పనుల విషయంలో ఔకతోకలు జరుగుతున్నాయని, వంద ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులలో తెలిసిన వ్యక్తుల కాడ 48 ఫీట్లు తెలియని వ్యక్తుల కాడ 50 ఫీట్లు సెట్ బ్యాక్ చేస్తున్నారని వివిధ పత్రికల్లో ఆరోపణలు రావడంతో కమిషనర్ స్పందించారు. ఈ నిర్మాణ పనుల విషయంలో ఆర్ అండ్ బి నామ్స్ ప్రకారం, లెంత్ ప్రకారం పనులు చేపట్టడం జరుగుతుంది తప్ప, రోడ్డు నిర్మాణ పనులలో ఎలాంటి వ్యత్యాసం అధికారులు కనబరిచిన ప్రజలు తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే ఎంతటి వారైనా వదలకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# మిత్రుడి ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**ఢిల్లీ,జూన్ 25 (వార్తాప్రభ) :** విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా కేశినేని శివనాథ్ సోమవారం పార్లమెంట్ లో చేసిన ప్రమాణ స్వీకారాన్ని స్వయంగా వీక్షించేందుకు ఆయన మిత్రుడు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరయ్యారు. అలాగే మరో మిత్రుడు టోన్ న్యూస్ ఇన్‌పుట్ ఎడిటర్ సుభాకర్ కూడా హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం పార్లమెంట్ ఆవరణలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు భరత్, అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధూర్ తో పాటు తన మిత్రులతో కలిసి కేశినేని శివనాథ్ మాట్లాడుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ముఖ్య అతిథులకు స్వాగతం పలికిన ఆహ్వాన కమిటీలో కేశినేని శివనాథ్, శ్రీ భరత్, హరీష్ మాధూర్ వున్నారు.

# వేలకోట్ల టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై సిబిఐ విచారణ చేపట్టాలి

- నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , అప్పటి మంత్రి కారుమూరు నాగేశ్వరరావు, సీఎంఓ లో చేసిన ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలోనే ఈ భారీ కుంభకోణం
- సమతా సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వరరావు




**విజయవాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా వేలకోట్ల టిడిఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందని ఆ నాటి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, అప్పటి ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ రెడ్డి ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించారని సమతా సైనిక రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వర్ రావు వెల్లడించారు. విజయవాడ లోటస్ లోని సమతా సైనిక్ దళ్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్పొరేషన్, మున్సిపాలిటీలను అడ్డాగా చేసుకొని టిడిఆర్ బాండ్ల కుంభకోణం చేపట్టారని నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పటి రాష్ట్ర మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సి ఎం ఓ లో ఉన్న ధనుంజయ రెడ్డి వీరు ముగ్గురు వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు . ప్రజలు తమ ఇంటి నిర్మాణాల కోసం కొన్ని ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న కట్టడాలు క్రమబద్ధీకరించుకునేందుకు ఈ టి డి ఆర్ బాండ్లు వీరి వద్ద నుంచి కొనుగోలు చేశారని పేర్కొన్నారు. ఆనాటి మంత్రి కారుమూరు నాగేశ్వరరావుకు బినామీ గా ఉన్న పులుపు అనిల్ కుమార్ ఈ కుంభకోణంలో ప్రముఖ పాత్ర వహించారు అని వీరు పేర్కొన్నారు. అప్పట్లో ఈ వ్యవహారంపై ఏసీబీ ఎంక్వయిరీ తూతూ మంత్రంగా నడిచిందని అనిల్ తన ప్రభావంతో ఈ విచారణను బుట్ట దాఖలు చేయించారని స్పష్టం చేశారు. ఈ భారీ కుంభకోణం లో వేల కోట్లు చేతులు మారాయని సిబిఐ, ఈ డి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కుంభకోణానికి సంబంధించి పూర్తి ఆధారాలతో రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో సమతా సైనిక్ దళ నేతలు సురేంద్రబాబు ,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# దేశం మెచ్చేలా ఆంధ్ర ప్రదేశ పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని ఎంత తీవ్రంగా దెబ్బ తీశారనేది... వ్యవస్థలను ఎంత నాశనం చేశారనే విషయాలను, కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందుపెట్టేందుకు శాఖల వారీగా శ్వేత పత్రాలు విడుదల చేస్తాము. పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తాను. ఎంతో ఇష్టంతోనే ఈ కీలకమైన శాఖలను తీసుకున్నాను. వ్యవస్థ మొత్తం అద్భుతంగా పని చేసేలా ముందుకు తీసుకెళ్తాను. సరైన నాయకత్వం లేకపోతే వ్యవస్థలు ఎలా నాశనం అవుతాయో గత ప్రభుత్వ పాలకులు ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. మళ్లీ వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు, అవి పూర్తిగా ప్రజల కోసం పని చేసేలా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేద్దాం. ఉద్యోగులకు అన్ని విధాలా అండగా నిలుస్తూ, సాధక బాధకాలను అర్థం చేసుకుంటూ పునరుత్తేజం కలిగించేలా పాలన ఉంటుందన్నారు.

**వింటాను... ఆలోచిస్తాను.. పరిష్కారం చూపుతాను ..** ఉద్యోగులు ప్రభుత్వంలో భాగం. వారికి నేను ప్రత్యేకంగా గౌరవం ఇస్తాను. నేను ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకునే. మీ సమస్యలన్నీ నాకు తెలుసు. ఒకటో తేదీన జీతం రాకపోతే ఎంత కష్టమో కూడా అర్థం చేసుకోగలను. నేను ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాత్రికి రాత్రి అద్భుతాలు చేసేస్తాను అని చెప్పను. ఉద్యోగుల వేదన వింటాను. వారి సూచనలను స్వీకరిస్తాను. మొదట మీ బాధలు ఆసాంతం వినేందుకు ప్రయత్నిస్తాను. అప్పటికప్పుడు పూర్తి చేసే సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తాను. ఓ సగటు సాధారణ మధ్య తరగతి ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం నుంచి వచ్చిన స్థాయిని నేను ఎప్పుడు మరిచిపోను. మీ కష్టాలు అన్ని నాకు తెలుసు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొనే కష్టాలను నా కుటుంబంలోని కష్టాలుగానే చూస్తానన్నారు.

**గత ప్రభుత్వం మిమ్మల్ని భయపెట్టింది.. మేము మిమ్మల్ని అర్థం చేసుకుంటాం..** పెను తు-పాను తర్వాత మళ్లీ ఇంటిని చక్కదిద్దుకోవాలి. రాష్ట్రానికి అలాంటి సమయం ఇది. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పాలకులు, ఉద్యోగులు పని చేసి వ్యవస్థలను నిలబెట్టాలి. ప్రజలకు పూర్తిస్థాయిలో వాటి సేవలు అందాలి. దీనికి ఏం చేద్దాం అనేది మీరు చెప్పండి. ఈ క్రతువులో మీ సమస్యలు ఉంటే వాటిని మాకు తెలియజేయండి. వ్యవస్థలతో పాటు ఉద్యోగుల సమస్యలు తీర్చే బాధ్యత తీసుకుంటాను. ఉద్యోగ సంఘాల నాయకులు సమస్యను వివరించడమే కాదు. దానికి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కూడా సూచించండి. దానిపై తగిన సహేతుకమైన నిర్ణయం మేము తీసుకుంటాం. ప్రభుత్వ వెన్నెముక ఉద్యోగులే. వారిని నిర్లక్ష్యం చేసే వ్యక్తిని కాదు. చిన్న చూపు చూసే వ్యక్తిని అంతకంటే కాదు. మీ సమస్య నా సమస్యగా భావిస్తాను. మీ సమస్యలన్నీ వినగలిగే శక్తి పూర్తిస్థాయిలో ఉన్న వాడినన్నారు.

# వెంకయ్య నాయుడు లాంటి మహానుభావులను.. కలవడం ఎంతో గర్వంగా ఉంది : ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** వెంకయ్య నాయుడు లాంటి మహానుభావులను కలవడం ఎంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఢిల్లీలోని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడును.. ఆయన స్వగృహంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య వద్ద వెనిగండ్ల రాము ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాముతో కొద్దిసేపు వెంకయ్య నాయుడు ముచ్చటించారు. గుడివాడ అభివృద్ధి కోసం.. రూపొందించుకున్న ప్రణాళికలను వెంకయ్య నాయుడుకు ఎమ్మెల్యే రాము వివరించారు. చక్కటి విజన్ తో ప్రజలకు సేవ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న రామును ఈ క్రమంలో అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. ప్రజలకు మంచి చేసేలా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే రాముకు సూచించారు. రాజకీయాల్లో లెజెండ్ అయిన వెంకయ్య నాయుడు సూచనలు పాటిస్తూ ముందుకు వెళతాను అని తెలిపారు. పెద్దలు వెంకయ్య నాయుడు చెప్పిన ప్రతి మాట ఎంతో విలువైనదని.. రాజకీయాల్లో వెంకయ్య నాయుడు లాంటి గొప్ప వ్యక్తులను.. ఆదర్శంగా తీసుకుని.. ప్రజా ప్రతినిధులంటే మరింత గౌరవం పెరిగేలా పనిచేస్తానని రాము పేర్కొన్నారు. బూతులు మాట్లాడడం.. రాజకీయ కక్ష సాధింపు నాకనవసరం. గుడివాడ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం.. గుడివాడను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడమే నా లక్ష్యమని వెనిగండ్ల రాము స్పష్టం చేశారు.

# మానవతా గుడివాడ శాఖ వారిచే పలు సేవా కార్యక్రమాలు



**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** మంగళవారం నాడు ఉమ్మడి కృష్ణా జిల్లా చైర్మన్ పొట్లూరి వీర శేషగిరి రావు బావగారైన కీర్తిశేషులు కాకర్ల లక్ష్మీ శ్వరరావు గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి భార్య శేషు కుమారి, కుమారుడు శ్రీ హర్ష, కుమార్తె సింధు, అల్లుడు అజయ్ గార్ల సౌజన్యముతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ వారిచే మంగళవారం ఉదయము మమతా వృద్ధాశ్రమంలో అల్పాహార కార్యక్రమం తరువాత కరుణాపీఠమున ందు, శాంతి వృద్ధాశ్రమం నందు, మందపాడు వృద్ధాశ్రమమునందు, అన్నదాన కార్యక్రమము, చీరలు, మగవారికి పంచలు, కాకర్ల లక్ష్మీ శ్వరరావు ఆత్మ శాంతి కొరకు సద్గతి ప్రాప్తి కొరకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి, ఉమ్మడి కృష్ణా జిల్లా చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు వారి సతీమణి శ్రీ లక్ష్మి, కో చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, నందమూరి పద్మజ, దండమూడి సీతారామస్వామి, చలువది వెంకట మోహనరావు, గంటా చంద్రశేఖర రావు, మెరుగు మాల బ్రహ్మయ్య, చిన్నం గంగాధర్, ఘంటసాల రామకృష్ణ, బి రాధాకృష్ణ, ఈడే శ్రీనివాసరావు, లక్ష్మయ్య, రాధా తదితర మానవతా కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమము జయప్రదం చేశారు.

# పశు సంచార వాహనాల్లో ఖాళీగా ఉన్న 5 పైలట్ (డ్రైవరు) పోస్టుల భర్తీ కొరకు ముఖాముఖీ ఇంటర్వ్యూ

- జూన్ 28వ తేదీ రాజమండ్రి పశు వైద్యశాలలో ఉదయం 10. గం.ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు ముఖాముఖి ఇంటర్వ్యూలు
- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి టి.శ్రీనివాసరావు



**రాజమహేంద్రవరం,జూన్ 25 (వార్తాప్రభ) :** తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పశు సంచార వాహనాలలో ఖాళీగా ఉన్నటువంటి అయిదు (5) పైలట్ (డ్రైవరు) పోస్టులను ముఖాముఖీ ఇంటర్వ్యూ ద్వారా జూన్ 28 వ తేది శుక్రవారం పశు వైద్య శాల, రాజమహేంద్రవరం ఆవరణలో ఉదయం 10. గం.ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు ఈ పోస్టులను భర్తీ చేయుటకు నిర్ణయించామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి టి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులను ఈ క్రింది నియమ, నిబంధనలను అనుసరించి తూర్పుగోదావరి జిల్లా, ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్. రమేష్ ఆధ్వర్యంలో ముఖాము-ఖీ ఇంటర్వ్యూ నిర్వహించి, తద్వారా అభ్యర్డులను సెలెక్ట్ చేయడము జరుగుతుందని, అర్హత గల అభ్యర్డులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

**పైలట్ (డ్రైవరు) పోస్టులకు ఉండవలసిన అర్హతలు :** 1. ఎస్. ఎస్. సి లేదా తత్సమాన విద్యార్హత పాసై ఉండాలి. 2. 2 లేదా 3 సంవత్సరముల అనుభవముతో హెవీ లైసెన్స్ కలిగి ఉండాలి. 3. వయస్సు : 35 సం.లు లోపు ఉండాలి (SC,ST,BC లకు 5 సం.లు వరకు వయస్సు సడలింపు కలదు) 4. జీతం రూ.12,000/- (ఒక మాసమునకు). 5. ఉదయం 8.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు విధులు నిర్వహించవలసివస్తుంది. పైన తెలిపిన పోస్టులకు గాను ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరములు గాని, రికమండేషన్లు గాని ఉండవని, అలాగే ఈ పోస్టులు కొరకు ఎలాంటి మధ్యవర్తులను నమ్మవద్దని, నేరుగా ఇంటర్వ్యూ స్థలానికి పైన తెలిపిన అర్హతలకు సంబందించి, ఒరిజినల్ కేర్టిఫికేట్ లు తో పాటు రెండు జిరాక్స్ సెట్ లను సెల్ఫ్ అట్టేస్టేషన్ తో మూడు పాస్ ఫోటోలు జతపరచి తీసుకొని రావాలన్నారు.దీనికి సంబంధించి ఎలాంటి ఫీజు లేదని, నిర్ణయించిన తేదీలో నిర్ణయించిన సమయానికి వస్తే సరిపోతుందని పేర్కొన్నారు.నిర్ణయించిన సమయంలోపు రాని వారి ధరఖాస్తులను స్వీకరించబడవని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. మరిన్ని ఇతర వివరములకు ఫోన్: 8801253588(వంశీ), 6260624232(రమేష్) ఫోన్ నెంబర్లు సంప్రదించవలసిందిగా ఆయన ప్రకటనలో కోరారు.

# గుడివాడ హోటల్స్ పై విజిలెన్స్ అధికారుల దాడులు



**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** గృహఅవసరాలకు వినియోగించే గ్యాస్ సిలీండర్లను హోటల్స్ లో (వాణిజ్యపరంగా) వినియోగిస్తున్నట్లు తెలుసుకుని మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు పట్టణంలోని పలు హోటల్స్‌లలో తనిఖీలు నిర్వహించి, అక్రమంగా వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సి.ఐ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్‌లోని కరూర్ వైశ్యబ్యాంక్ ఎదురు గల లక్ష్మీ శ్రీనివాస టిఫిన్ సెంటర్‌లో అక్రమంగా గృహ అవసరాలకు వినియోగించే 6 గ్యాస్ సీలిండర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. వీటిని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగబాబుకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ దాడులలో విజిలెన్స్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** పట్టణం మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకటహర చతుర్దశి పర్వ దిన వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు కపిలవాయి అశోక్ శాస్త్రి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం.. హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థం ప్రతి నెల దేవస్థానంలో సంకటహర చవితి రోజున శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో ప్రసాద్ తెలియజేశారు.

# ఘనంగా వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ డాన్ టు డస్క్ 2024




**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** శనివారము కపుల్స్ క్లబ్ నందు వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ డాన్ టు డస్క్ 2024 ఎంతో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 20 మంది స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్స్, చాకుమర. 2. బ్లైండ్ స్టిక్స్ ఇద్దరికీ వీధి వ్యాపారస్తులు ముగ్గురికి గొడుగులు. 3. పోలీస్ కానిస్టేబుల్ కి ఐదు మాస్కులు ఒక టవలు ఫ్లోరోసెంట్ జాకెట్. 4. శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానమునకు గోశాలలో గోవునకు దాణ వితరణ. మరియు వివాహ సమయం నిమిత్తములో కావలసిన పెండ్లిపిట్ట, కాడి, పాము కోళ్ళ ఇచ్చినాము. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు ఆహ్వానితులకు పేరుపేరున నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి చార్టెడ్ ప్రెసిడెంట్ వివన్ మాటూరి హరికృష్ణ, వివన్ బొగ్గవరపు రాజేష్ ఖన్నా, వివన్ పాబోలు సత్యనారాయణ, వివన్ మాజేటి శివనాగేశ్వరరావు, వివన్ బొగ్గవరపు చందు, వివన్ బచ్చు మురళీ, వివన్ కంతేటి హరినాథ్ బాబు, వివన్ మండ సాయిబాబు, క్లబ్ కార్యదర్శి వివన్ పెదమల్లు లక్ష్మీనారాయణ గుప్తా, కోశాధికారి వివన్ పెదమల్లు గోపాలకృష్ణమూర్తి, ఇతర క్లబ్ సభ్యులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# డిజిపి ని కలసిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్,జూన్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన ద్వారక తిరుమల రావుని మంగళగిరిలో గల రాష్ట్ర పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

# బాపులపాడు పంచాయతీ అంటువ్యాధులు ప్రబలకుండా అవగాహనా సదస్సు



**హనుమాన్ జంక్షన్,జూన్ 25 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం లో మంగళవారం గ్రామ సర్పంచ్ కమలాబాయి, పంచాయతీ కార్యదర్శి సి హెచ్ ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు , వాటర్ ట్యాంకు క్లోరినేషన్, పైపు లీకుల పరిశీలించుట, ప్రైవేట్ ro వాటర్ ప్లాంట్ పరిశీలించుట అదే విధముగా పాటశాలల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు పై సచివాలయం సిబ్బంది కి అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు.

# చెన్నైస్ అమిర్త గ్రూప్ విద్యా సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్ గా వర్ధమాన సినీనటి శ్రీలీలా




**విజయవాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** చెన్నైస్ అమిర్త గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ కి ప్రచార కర్త గా వ్యవహరించ నున్న ప్రముఖ వర్ధమాన సినీ కథానాయిక శ్రీలీల హోటల్ మేనేజ్మెంట్ విద్యా బోధనలో అగ్రగామిగా ఉన్న చెన్నైస్ అమిర్త గ్రూప్ విద్యా సంస్థలకు కు బ్రాండ్ అంబాసిడర్ గా ప్రముఖ హీరోయిన్ శ్రీలీల వ్యవహరిస్తారని , సంస్థ చైర్మన్ భూమీ నాథన్ ప్రకటించారు. విజయవాడ లో గ్రాండ్ విజయవాడ జీఆర్ టి హోటల్ లో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఈ విషయాన్ని ఆయన తెలియచేశారు. ఈ సందర్భగా "చెన్నైస్అమిర్త" గ్రూప్ చైర్మన్ భూమీ నాథన్ మాట్లాడుతూ, గత పద్నాలుగు సంవత్సరాలు గా చెన్నై ప్రధాన కేంద్రంగా బెంగళూరు, హైద్రాబాద్ , ఖైరతాబాద్, విజయవాడల్లో ఉన్న మా కాలేజీలో వేలాది మంది విద్యార్థులకు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో కూడిన హోటల్ మేనేజ్మెంట్ , హాస్పిటాలిటీ కోర్సులను బోధిస్తున్నా మన్నారు. సాంకేతిక ఆవిష్కరణలతో అత్యంత వేగంగా ప్రపంచం నింగిలోకి దూసుకెళుతున్న తరుణంలో , మేము మా విద్యా బోధనలో అనేక మార్పులకు శ్రీ కారం చేస్తున్నాము. అందులో భాగంగానే మా విద్యార్థులకు ఈ సంత్సరము నుండి వైమానికి రంగ విద్యను కూడా ప్రవేశ పెడుతున్నామన్నారు . అందుకోసం అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విలువలతో అత్యంత ఆధునిక ప్రమాణాలు కలిగిన మలేషియా కు చెందిన ప్రముఖ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఏవియేషన్ మేనేజిమెంట్ కళాశాలతోనూ హాస్పిటాలిటీ అండ్ హోటల్ మేనేజ్మెంట్ విద్యను అందిస్తున్న సింగపూర్ కు చెందిన బిర్మింగ్ హామ్ అకాడమీ తో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చు కునట్లు భూమీ నాథన్ తెలియచేశారు. .ఈ ఒప్పందాల ద్వారా మా కళాశాలలో చదివే విద్యార్థులు విద్యాభ్యాసం తో పాటు అనుభవ పూర్వక అభ్యాసం పొందుతూ ప్రతి నెలా తగిన పారితోషకాన్ని పొందుతారు. మా చెన్నైస్ అమిర్త కళాశాల ప్రారంభించిన నాటి నుండి ఈ పద్నాలుగేళ్లలో హాస్పిటాలిటీ హోటల్మేనేజ్మెంట్ లో డిగ్రీ , డిప్లమా పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాల్లో అనేక సంస్థల్లో వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యరంగం , టూరిజం బాగా విస్తరిస్తోంది, దానితో విమానయానం మరింత పోటీగా రాణి స్తోంది. ఆదిశగా ఉపాధి అవకాశాలు బహు మెండుగా పెరుగుతున్నాయి. అందుకే మా అకాడెమీలో హోటల్ మేనేజ్మెంట్ మరియు హాస్పిటాలిటీ తో పాటు ఈ సంవత్సరం నుండి ఏవియేషన్ విద్య ను ప్రవేశ పెట్టాము. మూడు దేశాల్లో చదవడం అనేది కోర్స్‌లోని ప్రధాన అంశం. ఆరు నెలల పాటు బర్మింగ్‌హామ్ అకాడమీ నుండి డిప్లొమా కోర్సును ఇంటర్న్‌షిప్ పొందుతూ చెన్నైస్ అమిర్త లో మొదటి సంవత్సరంలో చదువు కోవచ్చు మరియు ఆరు నెలల పాటు అడ్వాన్స్‌డ్ డిప్లొమాతో బర్మింగ్‌హామ్ అకాడమీలో సింగపూర్‌లో ఉండి రెండవ సంవత్సరంలో చదువుకోవచ్చు మరియు ఆరు నెలల పాటు ఇంటర్న్‌షిప్ అందించబడుతుంది. నెలకు ఎస్జీడి,1,500 వరకు సంపాదించవచ్చు - సుమారు లక్ష రుపాయలు, ఇది విదేశాలలో డిగ్రీ ఎంపికలకు దారి తీస్తుంది. విద్యార్థి యుకె లోని డి మోంట్‌ఫోర్ట్ విశ్వవిద్యాలయంలో ఒక సంవత్సరం పాటు డిగ్రీ ప్రోగ్రామ్‌లో చేర వచ్చు అక్కడ విద్యార్థి ఆరు నెలలు చదువుతారు మరియు యుకె లో ఆరు నెలల ఇంటర్న్‌షిప్ ద్వారా పని అనుభవాన్ని పొందుతారు. నెలకు 2,000 యురో డాలర్లు వరకు సంపాదిస్తారు - మన దేశీయ రూపాయల్లో సుమారు నెలకు రెండు లక్షలు . మూడేళ్ల కోర్సు పూర్తి అయ్యాక అత్యంత అర్హత కలిగిన గ్రాడ్యుయేట్ నిపుణులుగా సిద్ధమై వస్తారని వివరించారు. మా చెన్నైస్ అమిర్త అందిస్తున్న బోధనలు ఉపాధి అవకాశాలు మరింతగా విస్తరించాలని అందుకోసం ప్రచార కర్తగా నేటి వర్ధమాన హీరోయిన్ శ్రీలీల ను నియమించడం ఆమె ద్వార మా విద్యా సంస్థలఅందిస్తున్న బోధనలు, కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు మరింతగా ప్రచారం పొందుతుందని అన్నారు..ఈసందర్భంగా శ్రీ లీల తో రూపొందించిన ఓ వీడియో ను ఆవిష్కరించి ప్రదర్శించారు. బెంగుళూరులో జరిగిన ఎస్ఐసిఎ(సౌత్ ఇండియా క్యులినరీ అసోసియేషన్) పోటీల్లో లైవ్ వంట విభాగంలో బంగారు పతకం సాధించిన విజయవాడ క్యాంపస్ విద్యార్థి బసంత కుమార్ జెనాకు ముఖ్య అతిథి సత్కరించి, మొమెంటో అందజేశారు. ఈ సమావేశం లో ముఖ్య అతిధులుగా విజయవాడ హయత్ హోటల్ మేనేజర్ కమల్ దీప్ శర్మ, విజయవాడ ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ ఎం.ఎల్.కే రెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హయత్ ప్లేస్‌లోని హోటల్ మేనేజర్ మిస్టర్ కమల్ దీప్ శర్మ, చెన్నైస్ అమిర్త విద్యార్థులు తమ అనేక హోటల్స్ ల లో ఉన్నారని వివరించారు . యుఎస్ఏ లోని హయత్ రీజెన్సీలో రూ.నెలకు 1.85 లక్షలు జీతంతో ఇటీవలి చెన్నైస్ అమిర్త విద్యార్థి శ్రీ జమాల్‌పూర్ ప్రశాంత్‌ను ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్ఎల్కె రెడ్డి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్, విజయవాడ, విమానయాన పరిశ్రమ యొక్క భవిష్యత్తు వృద్ధిని మరియు రాబోయే కొత్త విమానాశ్రయాలను గుర్తించి, సమర్థవంతమైన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను గురించి చెప్పారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఏవియేషన్ మలేషియా (యూనికామ్)తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని ఆయన స్వాగతించారు మరియు ఈ భాగస్వామ్యం వల్ల ఏవియేషన్ పరిశ్రమలో కెరీర్‌ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. చెన్నైస్ అమిర్త గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన సి ఏ డి లియో ప్రసాద్, డీన్ డా. టి.మిల్టన్, హెడ్ ఆఫ్ యూనివర్సిటీ అఫైర్స్ భానుమతి, విజయవాడ క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆనంద రవికుమార్ , ఏరియా మేనేజర్ కృష్ణ కిషోర్, కాగిమాల్ దీప్ శర్మ హోటల్ మేనేజర్ హైయ్యత్,లియో ప్రసాద్ క్యాడ్ మిల్టన్ డీన్ తదితరులు పాల్గొన్నారు.











































Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188